


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 03-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 279 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మోసగాళ్ల మాటలు
# నమ్మొద్దు

- వైసీపీ ఆధ్వర్యంలో వంచనపై గర్జన దీక్ష
- నవరత్నాల ఫెక్సీ ఆవిష్కరణ
- నల్ల రంగు చొక్కాలతో నిరసన



అనంతపురం: నాలుగేళ్ల టీడీపీ ప్రభుత్వ పాలనపై సమరశంఖం పూరించింది ప్రధాన ప్రతిపక్షం వైసీపీ. అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో వంచనపై గర్జన దీక్ష పేరుతో భారీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. ఉదయం ప్రారంభమైన ఈ దీక్షా కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తరువాయి 2లో..

## ఏపీ టెట్ 2018 ఫలితాలు విడుదల
### విడుదల చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ ( ఏపీ టెట్ ) 2018 పరీక్షా ఫలితాలను రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం విడుదల చేశారు. నగరంలోని ఆంధ్ర విశ్వ కళాపరిషత్‌లో గల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూన్ 10 నుంచి తరువాయి 2లో..

## ప్రజలకు సుపరిపాలన అందిస్తాం

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



ఎస్.కోట: ఐదేళ్లు పాలించే అవకాశం జనసేనకు ఇవ్వాలని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రజలను కోరారు. తరువాయి 7లో..

## రౌడీయిజం ఉండటానికి వీల్లేదు

హోంగార్డులు, పోలీసులకు తేడా ఏమీ లేదు
శాంతి పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలి
హోంగార్డుల ఆత్మీయ సభలో సీఎం



వార్త 2వ పేజీలో..





## బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, కృష్ణ జిల్లాలలో మా యొక్క శ్రీదేవి డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ టీవీ వినియోగదారులకు తెలియచేయునది ఏమనగా ఈనాడు టెలివిజన్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో తలెత్తిన నెలసరి చెల్లించ వలసిన రుసుముల డిమాండ్ అధికముగా మరియు ఆచరణ సాధ్యం కానిది, ఏకపక్షంగా ఉండుటవలన ఈటీవీ వారి చానెల్స్ అనగా ఈ టీవీ, ఈ టీవీ ప్లస్, ఈ టీవీ లైఫ్, ఈ టీవీ అభిరుచి, ఈ టీవీ సినిమాలు, ఈ టీవీ ఆంధ్ర, మరియు ఈ టీవీ హెచ్. డీ., ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి, 21 దినముల తరువాత నిలిపి వేయబడు నని తెలియచేయడమైనది.

ఇట్లు
**శ్రీదేవి డిజిటల్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్**
బి-8/2 , ఇండస్ట్రియల్ ఎస్టేట్ ,
విశాఖపట్నం - 530007








# జన్మదిన శుభాకాంక్షలు.....

32 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయం.... నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం... 20 సంవత్సరాల శాసన సభ్యత్వం ....
అనకాపల్లి అభివృద్ధిపథానికి మార్గదర్శకత్వం.... ఆరు సంవత్సరాలు శాసన మండలి ప్రతిపక్ష నేతృత్వం...
నిరాడంబ పాలనకు ప్రత్యేక సాక్ష్యం.... రాజకీయం అంటే రాచరికం కాదని... అధికారం అంటే, అనుభవించడం కాదని....
నేటికి ప్రజల పక్షాన నిలబడి పోరాడే తత్వం అని నిరూపించిన రాజకీయ దిగ్గజం దాడి వీరభద్రరావు
మీ కీర్తి, మీ ఖ్యాతీ, మీ స్ఫూర్తి మా అందరి హృదయాలలో ఎప్పటికీ శాశ్వతం
అందుకే మీరంటే మాకు అభిమానం.... ప్రజా నాయకులు అయిన మీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ....



కొణతాల సత్యనారాయణ
మళ్ల రాజా
కొణతాల మురళీకృష్ణ
మళ్ల లక్ష్మి ప్రసాద్ (ఎం.ఎల్‌పి)
యల్లపు శ్రీనివాసరావు ,(వైఎస్)
దొడ్డి రమణ
విల్లూరి రాజశేఖర్

కర్రి చినఅప్పలనాయుడు
కోరుకొండ రాఘవ
బొడ్డపాటి చినరాజారావు
మొల్లి రమణబాబు
జెర్రిపోతుల ధర్మారావు
దొడ్డి చంద్రశేఖర్
గుండా శ్రీరామ్

ఆరేపల్లి శ్రీనివాసరెడ్డి
మేడిశెట్టి సత్తిబాబు
కొణతాల గోపికృష్ణ
నంబారి రమణయాదవ్
కొణతాల విజయ్
కాండ్రేగుల కృష్ణఅప్పారావు
వియ్యపు శ్రీనివాసరావు యాదవ్
భరినకాన త్రినాధరావు

డాక్టర్ ఎన్టీఆర్ లిటరేట్స్ కౌన్సిల్

# డ్రెయిన్లు, పుట్‌పాత్‌ల ఏర్పాటు ద్వారా సమస్య పరిష్కరించండి

- స్దానిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- 7వ వార్డు యం.వి.పిసెక్టర్-3 లో డ్రెయిన్ల పునర్నిర్మాణం, ఏర్పాటు
- పారిశుధ్య కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్దవహించండి
- జివిఎంసికమిషనర్ హరినారాయణన్





విశాఖపట్నం: జివియంసి 17వ వార్డులోని డ్రెయిన్లు, పుట్‌పాత్‌ల ఏర్పాటు ద్వారా స్దానికుల సమస్య పరిష్కరించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం 17వ వార్డు పెదవాల్తేర్, 7వ వార్డు యం.వి.పి సెక్టర్-3 లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదవాల్తేర్ డ్రెయిన్ విస్తరణ పనులను పరిశీలించారు. సత్వరం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం స్దానికుల ఫిర్యదు మేరకు పెదవాల్తేర్ మెయిన్‌రోడ్‌లో డ్రెయిన్, పుట్‌పాత్ ఏర్పాటు చేయాలని కోరగా పనులు చేపట్టాలని ఇ.ఇ వెంకటికి సూచనలిచ్చారు. నిబంధనల మేరకు గుర్తించి డ్రెయిన్, పుట్‌పాత్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆక్రమణలుంటే నోటీసులిచ్చి ఖాళీ చేయించాలని పేర్కొన్నారు. అనంతరం ఏడవ వార్డు యం.వి.పి సెక్టర్ 3 లో డ్రెయిన్లు పూడుకుపోవడం, సిల్ట్ తొలగించక వాననీరు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, రోడ్డు పైకి, ఇళ్ళలోకి ప్రవేశిస్తున్నందున డ్రెయిన్ల పూడిక తొలగించడం, పునర్నిర్మించి కాలువ సిస్టంను అభివృద్ధి చేయడానికి కార్యాచరణ, డి.పిఆర్ రూపొందించాలని పేర్కొన్నారు. పారిశుధ్యం నిర్వహణ లోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధవహించాలని ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మి తులసిని ఆదేశించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఏసిపి నాయుడు, ఇ.ఇ వెంకటి, డి.ఇ పద్మజ, శ్రీనివాస్, వెంకటరావు, ఏ.ఇ నాయుడు తదితరులు

## విద్యుత్ షార్టుసర్క్యూట్ తో గృహపకరణలు దగ్ధం

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి లోని అంబేద్కర్ కాలనీ కి చెందిన కంకడల మరిడేసు గృహం లోవిద్యుత్ షార్టుసర్క్యూట్ కారణంగా గృహోపకరణాలు కాలి బూడిదయ్యాయి .ఇంటిలో ఎవరు లేని సమయంలో ఈ ప్రమాదం సంభవించింది .ఈ ప్రమాదంలో టీవీ ,బీరువా ,ఫర్నిచర్ తో పాటు బట్టలన్నీ దగ్దమైయాయి .సోమవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపుచేశారు .ఇంటిలో వున్నా కొంత నగదు కాలిపోవడంతో బాధిత కుటంబం కట్టు బట్టలతో రోడ్డున పండింది .స్థానిక అంబేద్కర్ యూత్ సభ్యులు సంఘటన స్థలాన్ని పరిశిలించి విచారం వ్యక్తం చేశారు .

# అప్పన్న తొలిపావంచ ప్రారంభం మరియు దశావతార విగ్రహం ఆవిష్కరణ



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నడక దారిభక్తులకు పరమపవిత్రం అత్యంత ప్రాధాన్యత గలది అప్పన్న తొలిపావంచ మెట్లమార్గంలో నడుచుకుంటూ వెళ్ళేభక్తులు మొదట ఈ తొలిపావంచ దగ్గర కొబ్బరికాయకొట్టి నడక ప్రారంభిస్తారు అలాగే గిరిపౌర్ణమినాడు గిరిప్రదిక్షణ చేసే భక్తులు ఇక్కడ కొబ్బరికాయ కొట్టి ప్రదిక్షణ మొదలు పెడతారు రహదారిద్వారా వెళ్లేభక్తులు గ్రామప్రజలు తమవాహనాలు ఆపి స్వామికి దర్శించుకుని ప్రసాదాలు కొనుక్కొని వెళ్తారు రహదారులు విస్తరణలో పాతతొలిపావంచా తొలిగించిన సంగతి విదితమే దాని స్థానంలో కొత్తగా రాతితో మండపం నిర్మించి అప్పన్న నిజరూప నిత్యరూప విగ్రహన్ని అమ్మవార్లవిగ్రహాన్ని నిర్మించగా సోమవారంనాడు దేవాలయ అనువంశిక దర్మకర్త శ్రీ పుసపాటి అశోకగజపతిరాజుగారు సతీ సమేతంగా మానవవనరులు శాఖమంత్రి శ్రీ గంటాశ్రీనివసరావు మరియు బండారు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై కొండద్రిగువున తొలిపావంచాని కొబ్బరకాయకొట్టి ప్రారంభించారు అనంతరం కొండకు వెళ్లే మార్గంలో రామరావు స్కూలు మలుపు దగ్గర దశావతార విగ్రహన్ని కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ కోడూరి రామచంద్రమోహన్ ఇతర దేవస్థానం అదికారులు భక్తులు పాల్గొన్నారు

# కత్తి మహేష్‌పై చర్యలు తీసుకోకుంటే ఎంతటికైనా ఉద్యమిస్తాం

## స్వామి పరిపూర్ణానంద

తిరుపతి: కోట్లాది మంది హిందువులు దైవంగా కొలిచే శ్రీరాముణ్ణి అత్యంత నీచంగా మాట్లాడిన కత్తి మహేష్‌పై కఠినంగా సహించే వరకూ ఉపేక్షించేది లేదని స్వామి పరిపూర్ణానంద హెచ్చరించారు. సోమవారం తిరుపతిలో నిర్వహించిన విలేకరుల సమావేశం అయన మాట్లాడుతూ ఇతనిపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోక పోతే హిందూ సమాజం చూస్తూ ఉరుకోదన్నారు. లేని పక్షంలో ఇరు ప్రభుత్వాలు దీని పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శ్రీరాముడు ఎంత ఓర్పు వహించారో, అంతే సహనాన్ని ప్రక్కన పెట్టి, అదే పది తలల రావణుణ్ణి చీల్చి చెండాడాడన్నారు. అదే తరహా రాముణ్ణి కించపరిస్తే రామ దండు చూస్తూ ఊరుకోదని, తాట తీసే వరకూ ఉద్యమిస్తుందన్నారు. ఇది ఒక వ్యక్తి కండకావరంగా పలువురు అభిప్రాయపడుతున్నారన్నారు.

ఎవరైనా కులం పేరుతో, మతం పేరుతో విమర్శలు చేస్తే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చెయ్యమని భారత దేశ చట్టాలు చెప్తున్నాయి. అయినప్పటికీ కత్తి మహేష్ లాంటి వాచాలకులపై ఈ చట్టాలు ఏమి చెయ్యని పరిస్థితి నెలకొందన్నారు. అన్ని సెక్షన్లు బిగించి కట్టి మహేష్‌పై కఠిన చర్యలు తీసుకునే దాకా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కేవలం ఒక్క వర్గానికి మాత్రమే రక్షణ కల్పించే ఈ భారతీయ చట్టాలను సవరించాల్సిన అవసరం ఉండాలన్నారు.



**కత్తి మహేష్‌ను వెంటనే అరెస్ట్ చెయ్యాలి**
ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి,
జాతీయ ఉపాధ్యక్షుడు

కోట్లాది మంది పూజించే శ్రీరాముణ్ణి నిందించిన కత్తి మహేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒక మీడియా ఛానెల్‌లో జరుగుతున్నా ఈ చర్చలో అయన తన మనోభావాలను తెలిపారు. ఇతను శిక్షార్హుడు అని, మహేష్ నాస్తికునిగా చెప్పు కుంటున్నాడు, ఇతను ఏ సామజిక వర్గానికీ చెందినవాడు కాదు అని ఇప్పటి వరకూ ఇతన్ని అరెస్ట్ చెయ్యక పోవడం ప్రభుత్వాలు చేసిన తప్పు . తెలుగు రాష్ట్రాల దేవాదాయ శాఖ మంత్రులు ఏమి చేస్తున్నట్టు అని ప్రసాద్ ప్రశ్నించారు. పోలీసులు ఇతన్ని తక్షణం అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# నేడు ఏపిసెట్ ప్రవేశ పరీక్ష

ఆంధ్రా యూనివర్సిటీః రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్‌ను నేడు నిర్వహిస్తున్నట్లు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు.

ఉదయం 9.30 నుంచి 10.30 వరకు మొదటి పేపరు, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెండో పేపరు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షకు 42,677 మంది విద్యార్థులు దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. ఉదయం 6.30 గంటలకు ఏపిసెట్ కోడ్‌ను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో ఎంపిక చేస్తారు.

విద్యార్థులు తమ వెంట ఏదయినా ఒక గుర్తింపు కార్డును తీసుకువెళ్లాలని సూచించారు. బ్లూ, బ్లాక్ బాల్‌పాయింట్ పెన్‌తో సమాధానాలు గుర్తించాలన్నారు. ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష కేంద్రాలలోనికి విద్యార్థులను అనుమతించడం జరుగుతుందన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్ష మధ్యలో విద్యార్థులను పంపడం జరగదన్నారు. విద్యార్థులు పరీక్ష పూర్తయిన తరువాత ప్రశ్నాపత్రం, కార్బన్ కాపీని తమ వెంట తీసుకువెళ్లవచ్చునన్నారు.విద్యార్థులు తమ వివరాలను నామినల్ రోల్‌లో సరిచూసుకోవాలన్నారు.

# విత్తన బంతుల కార్యక్రమంలో మీరూ భాగస్వాములు కండి

## ఫోర్ట్ కాథోలిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోస్



విశాఖపట్నంః ప్రతి విద్యార్థీ తమ ప్రాంతంలో లభించే ఫలాలను ఆరగించి, ఆ ఫలాలలోని విత్తనాలను ఆరబెట్టి దాయాలనీ, విత్తన బంతులూ, గోళీలూ తయారు చేయాలనీ ఫోర్ట్ కాథోలిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోస్ అన్నారు. పర్యావరణ మార్గదర్శి వైశాఖి ప్రెసిడెంట్ డాక్టర్ సూరపనేని విజయకుమార్ నేతృత్వంలో ఆంధ్రాబ్యాంక్ శివాజీపాలెం బ్రాంచ్, పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థలు సంయుక్తంగా ఈరోజు (2 జూలై 2018) ఓల్డ్ పోస్టాఫీసు దగ్గరలో గల ఫోర్ట్ కాథొలిక్ స్కూల్లో ఆవిడ మాట్లాడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుంది. అడవులు అంతరిస్తున్నాయి.

కనుక మనమంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి విద్యార్థీ ఈ విత్తన బంతుల కార్యక్రమంలో పాల్గొని, వాటిని ఎండబెట్టి వర్షాలు కురియగానే అడవులు లేని కొండ ప్రాంతంలో చల్లి సామాజిక వనాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.

సోమవారం తమ స్కూల్లో 900 మంది విద్యార్థులతో 10,000 విత్తనాల బంతులు తయారు చేయడం జరిగిందన్నారు. ఇదే విధంగా నగరంలోని ప్రతి విద్యా సంస్థలోనూ కృషి చేయాలని కోరుతూ విత్తన బంతుల ఆవశ్యకతను, అవి ఎలా తయారు చేయాలనే అంశాలను వివరిస్తూ విద్యా సంస్థల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

కావున ప్రతి ఒక్కరూ ఈ విత్తన బంతుల కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 8897472088, 7382420996, 7207835806 నెంబర్లకు మీ పేరూ, వివరాలను నేరుగా లేదా ఎస్.ఎమ్.ఎస్ ద్వారా సంప్రదించ వలసిందిగా కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో పర్యావరణ మార్గదర్శి వైశాఖి వాలంటీర్లు, ఫోర్ట్ కాథోలిక్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్లేషనాత్మక దృష్ఠితో ఇంజనీరింగ్ విద్యలో రాణింపు

## గీతంలో ఐఐటి ప్రొఫెసర్ కె.కృష్ణయ్య



సాగర్‌నగర్ : ఇంజనీరిగ్ విద్యను అబ్యసించే వారు విశ్లేషనాత్మక దృష్ఠిని, ప్రతి అంశాన్ని ప్రశ్నించి సందేహ నివృత్తి చేసుకునే తత్వాన్ని అలవరచు కోవాలని అప్పుడే భవిష్యత్తులో ప్రయోజకులుగా రాణిస్తారని ఐఐటి (తిరుపతి) అకాడమిక్ రీసెర్చి డీన్ ప్రొఫెసర్ కె.కృష్ణయ్య సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నూతనంగా ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ ప్రధమ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి సోమవారం ఆయన ప్రసంగించారు. ఇంజనీరింగ్ లో అన్ని శాఖలకు సమాన ప్రాధాన్యత ఉంటుందని అయితే విద్యార్థులు కనబరిచే వ్యక్తిగత ప్రతిభ కారణంగానే కొన్ని శాఖలకు (బ్రాంచి) శిఖరస్థానం లభిస్తుంద న్నారు.ఇంజనీరింగ్ పుట్టుక క్రీస్తు పూర్వం 6000 సంవత్సరం నాటిదని నీటి పారుదల సౌకర్యాలు, పంటల దిగుబడి పెంచడం, గాలిమరల తయారీ ద్వారా ప్రగతి సాధిస్తూ వచ్చిందన్నారు. సమాజహితంగా భావించే నూతన శాస్త్ర పరిశోధనలను ఇంజనీరింగ్ నిపుణులు మాత్రమే ఆవిష్కరించగలరని ఆయన పేర్కొన్నారు.ఇంజనీరింగ్ లో సబ్జెక్టులను అర్థం చేసుకోవాలంటే లాజికల్‌గా ఆలోచించడం నేర్చుకోవాలని, కొత్త కోణంలో ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ సమాధానం పొందగలిగితే ఉత్తమ ఇంజనీర్లుగా మారవచ్చునన్నారు.

కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అద్యక్షత వహించగా, సహయ ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ సి.హెచ్.మురళీ మోహన్, డాక్టర్ సి.వి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనము**

ప్రకటన నెం. eT-SrDME-WAT-64-2018

**పని పేరు:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సైడింగ్ (VSPS) మరియు R&D డిపోలు యొక్క ఆఫీసర్ ఇన్-ఛార్జి అధికారిక వాడకం కొరకు రోడ్డు వాహనం-01 నెంబరు 03 సంవత్సరాల కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

**సుమారు పని విలువ:** ₹ 12,81,866/-, బయానా: ₹ 25,640/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 03 సంవత్సరములు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 02.08.2018న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు/వాల్తేరు

PR-202/J/18-19


## ఘనంగా శ్రీ ఉమాచంద్రమౌళీశ్వర స్వామి వారి నాల్గవ వార్షికోత్సవం వేడుక

సింహాచలం : కొండద్రిగువున విజినిగిరిపాలెంలో వెంచేసియున్న శ్రీ ఉమాచంద్రమౌళీశ్వర స్వామి వారి నాల్గవ వార్షికోత్సవ వేడుకలు ఘణంగా జరిగాయి ముందుగా ఆలయాన్ని పూలతో అలంకరించి శివలింగాన్ని వెండికవ చతంతో పూలమాలలతో అలంకరించారు ద్వాదశా సోదరులు స్వామి అమ్మవార్ల కళ్యాణం కడురమ్యంగా జరిపించారు. అశేషభక్తజన సందోహం మద్య కడురమ్యంగా కల్యాణం జరిగింది అనంతరం భక్తులకు స్వామిఅమ్మవార్లఅక్షతలు తీర్థప్రసాదములు అర్చకస్వామి ఉదయకృష్ణ అందజేసి ఆశీర్వదించగా ఈ కల్యాణోత్సవంలో బారీ ఎత్తున జంటలు భక్తులు పాల్గొన్నారు వార్షికోత్సవం పురస్కరించుకుని భక్తులకు అన్నధానకార్యక్రమం ఏర్పాటుచేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సబ్యులు అప్పారావు గారు సత్యవతి గారు ఇతర సబ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో విజినిగిరిపాలెం,లండగరువు, సింహాచలం ఇతరప్రాంతాల భక్తులు కూడా భారీగా పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 9 ఫిర్యాదులు

విశాఖపట్నం, :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 9 ఫిర్యాదులు అందాయి.

అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవజోన్‌కు సంబంధించి రెండు అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 124 పిర్యాదులు

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 124 ఫిర్యాదులు అందాయి.

అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 124 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 30 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 11, నాలుగవ జోన్‌కు సంబంధించి 6, ఐదవ జోన్‌కు సంబంధించి 71, ఆరవ జోన్‌కు సంబంధించి 6 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 18, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 6, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 47, యుసిడి విబాగానికి సంబంధించి 3, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 27, ఇతరులకు సంబంధించి 23 పిర్యాదులు అందాయి.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WCH/5/Cloakroom/VSKP/18, తేది.: 27-06-2018

**పనిపేరు:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద క్లోక్ రూమ్ సదుపాయం మేనేజ్‌మెంట్

**3 సంవత్సరాలకు పనివిలువ:** రూ. 59,07,837/-, బయానా : 1,18,157/-, టెండరు ఫారం ఖరీదు: రూ. 1000/-

డాక్యుమెంట్ అమ్మకం: తేదీ & సమయం: 03-07-2018 న 1000 గంటలు నుండి. డాక్యుమెంట్ కలెక్షన్‌కు ఆఖరు తేది మరియు సమయం: 05-08-2018 న 1815 గంటలు వరకు. డాక్యుమెంట్లు దాఖలుకు ఆఖరు తేది మరియు సమయం: 06-08-2018 న 1500 గంటలు వరకు. టెండర్లు తెరచు తేదీ & సమయం: 06-08-2018 న 1530 గంటలు.

టెండరు ఫారంలు లభించు చోటు : సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, ఈస్ట్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం. టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైట్: www.eastcoastrail.indianrailways.gov.in నందుకూడా లభిస్తాయి.

ఇంటర్ నెట్ నుండి డౌన్‌లోడ్ చేసిన టెండరు డాక్యుమెంట్లలో ఏదైనా వ్యత్యాసమున్నచో ఈ కార్యలయం నందు లభించు మాస్టర్ కాపీతో సరిచూసుకోనవలెను. మరియు టెండరు దారు(లు) అందుకు బధ్ధులై ఉండవలెను. ఇందుకు సంభందించి ఎలాంటి క్లెయిము పరిశీలించబడదు

డివిజనల్ కమర్షియల్ మేనేజర్(Co. Ord.)/వాల్తేరు

PR-204/J/18-19



File No.REV-ULCOSLM(NOC)/133/2018-SA2(ULC2)-VSKPCO

ఎస్.ఎల్.నెం.216/2018/ సీ.స.23/06/2018 జిల్లా కలెక్టర్ కార్యాలయము విశాఖపట్నం

**పత్రికా ప్రకటన**

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ ఉపాధ్యాయుల సుబ్బారావు (తండ్రి.సన్యాసయ్య) ఈ క్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు/భవనమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము"(NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (చ.మీట) |
|---|---|---|
| మాధవధార | 39/IAI/IAI | 268 |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**G.SRIJANA**
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపింట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం

# సెయింట్‌ఆన్స్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల కలయిక




భీమునిపట్నం : భీమిలి లో వున్న సెయింట్ ఆన్స్ హైస్కూల్ లో 40 ఏళ్ళ క్రింద ట 1978-80 లో 6,7 తరగతులు తదువుకున్న పూర్వ విద్యార్థులు సెయింట్ ఆన్స్ స్కూల్ ఆవరణలో ఆదివారం కలుసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అల్లం రామకృష్ణ, సంకురుభుక్త. జోగారావు, పి. జార్జి సూర్య కుమార్,సయ్యద్ అన్వర్ భాషా సబ్బిశెట్టి శ్రీనివాసరావు ల ఆలోచనే ఈ కలయిక కు మూలకారణం అయింది. గత ఏడాదిగా చేస్తున్న కృషి యే ఆదివారం 40ఏళ్ళ క్రింద జ్ఞాపకాలు తిరిగి అందరూ పంచుకున్నారు. అయితే ఈ కలయిక కార్యక్రమంలో తాము విడి పోయినప్పటి నుండి నేటి వరకూ జరిగిన సంతోషాలు, దుంఖం, చిలిపి తనాలు ఈ కార్యక్రమంలో పంచుకున్నారు. ఉదయం 10 గంటలనుంచే ఒకొక్కరిగా పాల్గొనగా వారి పాత రోజులు గుర్తుకు వచ్చి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కాగా తమతో కలిసి చదువు కుని మృతి చెందిన ముగ్గురు కూరాకుల సన్యాసి రావు, పూడికల రామారావు, కర్రోతు మోహన్ కృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన విశ్రాంత ఉపాధ్యాయునిలు సిస్టర్ ఫిలోమినా,సిస్టర్ ఆన్ థెరీసా,సిస్టర్ దీప,సిస్టర్ సాంధ్ర,సిస్టర్ ఎలిజబెత్, సోస్టర్ రెజిస్ రాజ్యలక్ష్మి, కుసుమ లను ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిస్టర్ ఫిలోమినా మాట్లాడుతూ ఒక దీపం ఇంకో దీపంను వెలిగించి నట్లే ఒక ఇంట్లో చదువు కున్నవారు ఉంటే ఇంకో కరు చదివించగలరని అన్నారు. ఎంతో పెద్దవారయి తమపిల్లలనీ ఉన్నతంగా చదివించుకుని తీరిక లేని సమయంలో ఈవిధంగా ఆత్మీయంగా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నైజీరియా లో స్థిరపడిన పెట్రోలియం కార్పోరేషన్ మేనేజర్ వజ్జల శేఖర్ మాట్లాడుతూ తోటి విద్యార్థులు ఈవిధంగా కలుద్దామనీ ఫోన్ చేయగానే దూరంగా ఉన్నానుకదా అనే ఆలోచన లేకుండా బ'యలు దేరి వచ్చాననీ తెలిపారు.అంతే కాకుండా హైదరాబాద్,విజయవాడ,విశాఖ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలిసి నందుకు పూర్వవిద్యార్థుల ఆహ్వానకమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# భీమిలి జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం



భీమునిపట్నం : స్థానిక బ్యాంకు కాలనీలో ఇళ్ళకు రాకపోకలకు అడ్డుగా గోడను కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సాగర వికాస పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం సి.ఇ.ఓ కందుల శ్రీనివాస కుమార్, సిబ్బంది కలిసి ఈ రోజు జోనల్ కమిషనర్ పి..దుర్గాప్రసాద్ కీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ ఇద్దరు అన్నదమ్ములు మధ్య చిన్నపాటి గొడవలు వలన గ్రామస్థులు లను చుట్టు ప్రక్కల వున్న స్థల యజమానులను వాళ్ళ స్థలాలకు దారిని ఇవ్వ కుండా అడ్డంగా గోడ కట్టినట్లు చెప్పారు. అధి కారులను అడిగినా పట్టించుకోవడం లేదని వారు చెప్పారు.వెంటనే అ వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను కోరారు. అలాగే తగరపువలస జోన్ పరిధి లో పదవ వార్డ్ సబ్బివాని వీదిలో మురుగు నీరు పోవుటకు సరి యైన కాలువాలు లేవని వాడిన నీరు ఎక్కడ పడితే అక్కడే నిల్వయుండ వలన దుర్వా సన వస్తోందని, అలగే దోమలు ఎక్కువ వుండం వలన అంటు రోగాల బారిన పడు తున్నారని వెంటనే కాలువలు నిర్మించాలని కోరారు, అనం తరం కమీషనర్ పి.దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

ఇందులో కె.గణపతిరావు బి.సురేష్ వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు, కార్యదర్శులకు
# ఖాతాలు ప్రారంభించాలి

గొలుగొండ : సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఖాతాలు ప్రారంభించాలని ప్రభుత్వం నుండి ఈఒపిఆర్‌డికి ఆదేశాలు అందాయనిఈఒపిఆర్‌డి త్రిమూర్తులు తెలిపారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు జమ చేసేం దుకు జాయింట్ ఖాతాలు ప్రారంభించాలని తమకు ఆదేశాలు అందాయనితెలిపారు. గతంల గ్రామ సర్పంచ్‌కు మాత్రమే ఖాతా ఉండేది. ఇకపై 14 ఆర్థిక సంఘం నిధులు జమా కావాలంటే తప్పనిసరిగా సర్పంచ్‌లకు, కార్యదర్శులుకు, లేదా ఈఒపిఆర్‌డితో ఖాతాలు త్వరితగతిన ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## బాలరేవుల గ్రామంలో
# సరుకుల పంపిణీకి చర్యలు

కొయ్యూరు : కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ బాలరేవుల గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లుగా తహశీల్దార్ రమాదేవి తెలిపారు. బాలరేవుల, చీడిపల్లి జిసిసి డిపోలు ప్రస్తుతం కొయ్యూరులో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. చీడిపల్లి, బాలరేవుల డిపోలను బాలరేవులలో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ మేరకు నిత్యావసర సరుకులను అక్కడకు తరలించాలని జిసిసి బిఎంను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా సాధికారిక సర్వే చేసే సమయంలో పేర్లు నమోదు చేయించుకోని వారంతా వెంటనే నమోదు చేయించుకోవాలన్నారు. సర్వేలో పేర్లు లేకపోవడంతో సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. ఈ విషయాన్ని గమనించి నమోదు చేయించుకోవాలన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ సమస్య

యలమంచిలి రూరల్ : రూ.11లక్షల వ్యయంతో డివైడర్ ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ డ్రైనేజీ వ్యవస్థను విస్మరించింది. దీంతో పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో చిన్నపాటి వర్షానికే రోడ్డు బురదమయంగా మారుతోంది. ఆర్టీసి కాంప్లెక్స్ నుంచి రైల్వేస్టేషన్ వరకూ ఉన్న రోడ్డుకు మధ్యలో మున్సిపాలిటీ రూ.11లక్షల నిధులు వెచ్చించి చిన్న డివైడర్ నిర్మాణం చేపట్టింది. దీని వల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోగా ఇప్పుడు వర్షం పడితే ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోతుంది. ఈ మార్గంలో వెళ్లేవారు మున్సిపాలిటీ పాలకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వృధాఅ పోసి చిన్న డివైడర్ నిర్మాణం చేపట్టి ప్రయోజనం లేదని వాపోతున్నారు. రోడ్డుపై నీరు నిలవకుండా ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడం దారుణమంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధి కారులు స్పందించి రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థికి నగదు అందజేత


నగదును అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : పెదబొడ్డేపల్లి వాసవీ క్లబ్ సభ్యులు, రీజియన్ చైర్మన్ రామజోగారావు పెదబడ్డేపల్లి గ్రామానికి చెందిన శిరం శిరం మౌనిక 10/10 సాధించి ట్రిబుల్ ఐటి సీటు శ్రీకాకుళం వచ్చింది. చదువు నిమిత్తం రూ.10వేలను మౌనిక తండ్రి రమేష్‌కి అంద జేశారు. వారికి చదివించే స్థోమత లేకపోవడంతో తన వంతు సహ కారం చేశామని రీజియన్ చైర్మన్ రామజోగారావు తెలిపారు. మౌనిక మంచి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు.

## ఈ నెల 4న జరుగు
# అల్లూరి జయంతికి విస్తృత ఏర్పాట్లు



గొలుగొండ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 121వ జయంతినికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని నర్సీపట్నం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం కేడిపేట అల్లూరి పార్కులో అధికారులతో, ప్రజాప్రతి నిధులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జయంతి సందర్భంగా విద్యార్థు లతో భారీ ర్యాలీ, వందలాది మందికి భోజన సౌకర్యాల ఏర్పాటుకు సిద్దం చేయడం, జయంతి కార్యక్రమానికి విచ్చేసే ప్రజాప్రతి నిధులకు, అధికార్లు, విద్యార్థులకు, ప్రజలకు పూర్తి స్థాయిలో ఫర్నీచర్ తదితర అన్ని ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. జయంతి రోజున నర్సీ పట్నం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నుండి 100 మంది విద్యార్థులతో అల్లూరి వేషధారణతో అలరించేలా అల్లూరి జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో చెప్పేలా నృత్య ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించేలా తగు చర్యలు చేపడుతున్నా మన్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో గత రెండు రోజులుగా గ్రామంలో పారిశుద్య పనులు దగ్గరుండి నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబేద్కర్, అంగన్వాడీ సిడిపిఒ శ్రీకళ, ఎంపిడిఒ సువర్ణ రాజు, ఎంఇఒ నాగేంద్ర, జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, గొలుగొండ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ మడ్డు శ్రీనివాస రావు, టిడిపి జిల్లా కోశాధికారి లగుడు ధనాజీ, సర్పంచ్ లగుడు పద్మ, లగుడు మురళీకృష్ణ, ఇతర శాఖాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్లను నియమించాలి

## సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జక్కు నరసింహ మూర్తి

నర్సీపట్నం : అవినీతి అక్రమాలు బయటపడుతాయన్న భయంతోనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమాచార కమిషనర్లను నియమించడంలో కాలయాపన చేస్తుందని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి ఆరోపించారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తుందని గత ఏడాది సెప్టెంబర్ 21లోగాకమీషనర్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు సిడబ్ల్యూపి నెంబరు 164/2017తో పాటు కోర్టు దిక్కరణ కేసు నెంబరు 877/18 సైతం ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. దీనిపై ఇటీవల విశాఖలో సమాచార హక్కు చట్టం క్రియాశీల ఉద్యమకర్తలు అందరూ సమావేశమై నెల రోజుల్లోగా కమీషనర్లను నియమించకపోయినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారన్నారు. సమాచర హక్కు చట్టం అమలులోకి వచ్చి నేటికి 13 సంవత్సరాలు అయినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రచారం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. స్వీయప్రచారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం అవినీతి, అక్రమాలు నిరోధిం చడానికి జవాబుదారీతనం తీసుకు రావడానికి వజ్రాయుధంగా ఉన్న ఆర్‌టిఐ చట్టం అమ లుకు నిధులు కేటాయించక పోవడం చాలా విచారకరమన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసమంటూ 1100, గ్రామదర్శిని పేర్లతో ప్రచారం చేస్తున్న ప్రభుత్వం అన్న ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్‌టిఐ యాక్టు 2005 సెక్షన్ 41(బి)ను పూర్తిస్థాయిలో అమలు జరిపితే కార్యా లయాల చుట్టూ ప్రజలు తిరిగే బాధలు ఉండ వన్నారు. రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యా లయం మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్పటికి పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవ డంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జక్కు నరసింహ మూర్తి

మొదటి పేజీ తరువాయి

# మోసగాళ్ల మాటలు నమ్మొద్దు

మాజీ ఎంపీలు, పార్టీ నేతలు పాల్గొన్నారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తర్వాత జిల్లాకు చెందిన పార్టీ నేత రూపొందించిన వైఎస్ జగన్ నవరత్నాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. నేతలు, కార్యకర్తలు నల్ల రంగు చొక్కాలతో తమ నిరసనను తెలియజేశారు.

దీక్షా కార్యక్రమంలో టీడీపీ సర్కార్ పాలనపై నేతలు విరుచుకుపడ్డారు. చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల్ని మోసం చేసి.. ఇప్పుడు హోదా పేరుతో హడావిడి చేస్తున్నారని విమర్శించారు. దీక్షలు, పోరాటాల పేరుతో ప్రజల్ని మభ్య పెట్టాలని అధికార పార్టీ చూస్తోందని.. మరో ఏడాదిలో ఎన్నికలు వస్తుండటంతో ఈ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. అలాంటి మోసగాళ్ల మాటలు నమ్మొద్దన్నారు నేతలు.

ప్రత్యేక హోదా కోసం నాలుగేళ్లగా వైసీపీ మాత్రమే పోరాటం చేస్తోందన్నారు నేతలు. రాష్ట్రం ప్రయోజనాల కోసం నిజమైన పోరాటం చేస్తుంది ఎవరో టీడీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజల అన్ని పరిణామాలను గమనిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం కూడా దగ్గరపడిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు కూడా సిద్ధమవుతున్నారని వ్యాఖ్యానించారు.

***దొంగ దీక్షలతో టీడీపీ ప్రజలను మోసం చేస్తోంది***
***మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ***

వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్ వల్లే ప్రత్యేక హోదా ఇంకా బతికే ఉందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దొంగ దీక్షలతో టీడీపీ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. సీఎం చంద్రబాబు ఢిల్లీకి 29 సార్లు వెళ్లినా ప్రయోజనం కలగలేదని బొత్స అన్నారు. కాగా ఇవాళ అనంతపురం ఆర్ట్సంస కాలేజీ ఆవరణలో వైసీపీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు వంచనపై గర్జన దీక్ష చేపట్టారు.

***మోడీ, బాబు ఏ1, ఏ2***

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశంలోకి చేరి, తమ పదవులకు రాజీనామాలు చేయని వారు పశువులతో సమానం అని వ్యాఖ్యానించారు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి. అనంతపురం కేంద్రంగా జరుగుతున్న వంచనపై గర్జనకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విభజన హామీలు నెరవేర్చలేదని బీజేపీ, టీడీపీలపై విరుచుకుపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబుది మోసపూరిత వైఖరి అని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీది అలసత్వం అని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై రాచమల్లు తీవ్రంగా విరుచుకుపడ్డారు. వారు పశువులతో సమానం అని వ్యాఖ్యానించారు. మరో ఎమ్మెల్యే ఆళ్ల రామకఈష్ణారెడ్డి మాట్లాడుతూ.. అధికారం కలిసి అనుభవించిన నాలుగేళ్ల పాటు చంద్రబాబు నాయుడు ప్రధాని మోడీని ఏమీ అనలేదు అని గుర్తు చేశారు. అప్పట్లో ప్రత్యేకహోదా వద్దు అని చంద్రబాబు నాయుడు అన్నారన్నారు. ప్యాకేజీలు చాలని అన్నారని, వాటిని ముఖ్యమంత్రి, మంత్రులే స్వాహా చేశారన్నారు. ఇప్పుడు కూడా మోడీని గట్టిగా అడిగే ధైర్యం బాబుకు లేదని ధ్వజమెత్తారు.

మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి జరిగిన అన్యాయంలో ఏ1, ఏ2 ముద్దాయిలు మోడీ, చంద్రబాబులే అని వ్యాఖ్యానించారు. విభజన చట్టాన్ని అమలు పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా వచ్చి ఉంటే పరిశ్రమలు వచ్చేవని అన్నారు. హోదా కోసం వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దీక్షలు చేస్తే వాటిని చంద్రబాబు అడ్డుకున్నారని అన్నారు. ప్రత్యేకహోదా కోసం తాము ఎంపీ పదవులకు రాజీనామాలు చేశామని, వాటిని కూడా చంద్రబాబు వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు.

ప్రత్యేకహోదా అంటే జైలుకే అని చంద్రబాబు నాయుడు స్వయంగా హెచ్చరించారని, హోదా కోసం పోరాడుతున్న వారిని చంద్రబాబు నాయుడు జైల్లో పెట్టించారని ధ్వజమెత్తారు వైసీపీ ఎమ్మెల్యే భూమన.

# ఏపీ టెట్ 2018 ఫలితాలు విడుదల

19 వరకూ తొమ్మిది రోజుల పాటు 113 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 397957 మంది దరఖాస్తు చేసుకోగా 370573 మంది (93.11 శాతం ) హాజరు కాగా వారిలో 213042 మంది ( 57 . 48 శాతం ) అర్హత సాధించారని తెలిపారు. వీరిలో ఓసీ అభ్యర్థులకు అర్హత మార్కులను 60 శాతం ( 150 మార్కులకు గాను 90 రావాలి ), బీసీ అభ్యర్థులకు అర్హత మార్కులను 50 శాతం ( 150 మార్కులకు గాను 75 రావాలి ), ఎస్సీ అభ్యర్థులకు అర్హత మార్కులను 40 శాతం ( 150 మార్కులకు గాను 60 రావాలి ) వస్తే చాలు అని తెలియచేసారు. ఈవిధంగా అర్హత సాధించిన వారి జాబితాను సోమవారం అయన విడుదల చేశారు. గత ఏడాది టెట్లో 4,30 వేల మంది హాజరయ్యారు. ఇంప్రూవ్మెంట్ కోసం చాలామంది తిరిగి ఈ ఏడాది దరఖాస్తు చేశారని, జూన్ 20న తొలి కీ విడుదల, 7227 వచ్చాయి, వాటిల్లో 846 మాత్రమే రుజువులు వచ్చాయి. తుది కీ 26న విడుదల చేశామని తెలియచేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ వారికి క్రీడా ప్రావీణ్యత ఉన్నట్టయితే వాటిని కూడా చూసి వారికి కౌనెలింగ్ జరుగుతుందని తెలిపారు.

**ఆ మొత్తం సబ్జెక్టుల వారీగా పూర్తి వివరాలు....**

పేపర్ 1కు 169051 మంది దరఖాస్ట్ చేసుకోగా, 160796 మంది పరీక్షకు హాజరుఅయ్యారు. వీరిలో 111527 మంది అర్హత సాధించారు. మొత్తం ఈ పరీక్షలో 69.36 శాతం అర్హత సాధించారు.

పేపర్ 2ఏ లో సోషల్ సబ్జెక్టుకు 66922 మంది దరఖాస్ట్ చేసుకోగా, 62466 మంది పరీక్షకు హాజరుఅయ్యారు. వీరిలో 28172 మంది అర్హత సాధించారు. మొత్తం ఈ పరీక్షలో 45 .1 శాతం అర్హత సాధించారు.

పేపర్ 2 ఏ లో గణితం, సైన్సు సబ్జెక్టుకు 77832 మంది దరఖాస్ట్ చేసుకోగా, 70453 మంది పరీక్షకు హాజరుఅయ్యారు. వీరిలో 29823 మంది అర్హత సాధించారు. మొత్తం ఈ పరీక్షలో 42 .33 శాతం అర్హత సాధించారు.

పేపర్ 2 ఏలో భాషా సబ్జెక్టులకు 68013 మంది దరఖాస్ట్ చేసుకోగా, 61462 మంది పరీక్షకు హాజరుఅయ్యారు. వీరిలో 35197 మంది అర్హత సాధించారు. మొత్తం ఈ పరీక్షలో 57 .27 శాతం అర్హత సాధించారు.

పేపర్ 2 బి లో ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుకు 16139 మంది దరఖాస్ట్ చేసుకోగా, 15396 మంది పరీక్షకు హాజరుఅయ్యారు. వీరిలో 8323 మంది అర్హత సాధించారు. మొత్తం ఈ పరీక్షలో 54 .06 శాతం అర్హత సాధించారు.

ఈ పరీక్షలకు మొత్తం 397957 మంది దరఖాస్తు చేసుకోగా 370573 మంది (93.11 శాతం ) హాజరు కాగా వారిలో 213042 మంది ( 57 . 48 శాతం ) అర్హత సాధించారని తెలిపారు.

# రౌడీయిజం ఉండటానికి వీల్లేదు

అమరావతి: రాష్ట్రంలో రౌడీయిజం ఉండటానికి వీల్లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో సోమవారం నిర్వహించిన హోంగార్డుల ఆత్మీయ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోంగార్డులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటున్నారని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం హోంగార్డులను, పోలీసులకు వేరుగా చూడటం లేదన్నారు. ఇది సన్మాన సభ కాదని.. హోంగార్డుల చైతన్య సభ అని పేర్కొన్నారు. కేంద్ర సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఆర్థిక వ్యవస్థ సహకరిస్తే మొట్టమొదట హోంగార్డులనే ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలను కాపాడటంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని సీఎం



పోలీసుశాఖకు సూచించారు. లాక్డ్ హౌస్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ పనితీరు చాలా బాగుందని కితాబిచ్చారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.12/2018-19/ E.E-II(WS-M)/DB/ Dt:28-06-2018

స్వచ్ఛ ఆంధ్ర — స్వచ్ఛ విశాఖ

| | Tender Notice | |
|---|---|---|
| 1. | Number of works | : 2 Nos |
| 2. | Value of Works (ECV) | : Rs.26.77 Lakhs |
| 3. | Down Loading Starting Date | : 29-06-2018 @ 05.00 PM |
| 4. | Down Loading End Date | : 16-07-2018 @ 02.00 PM |
| 5. | Last date of submission Bid | : 16-07-2018 @ 03.00 PM |
| 6. | Date of opening Tenders | : 16-07-2018 @ 04.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-II(WS-M) before applying for tender schedules and visit VSP @ www.apeprocurement.gov.in

E.E.-II(WS-M)

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం – స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## చంద్రన్న భీమా పరహారం పంపిణీ



భీమునిపట్నం : భీమిలి జోనే లో 16వవార్డులో మృతి చెందిన పొట్టి అప్పలకొండ భార్య అరుణకు చంద్రన్నభీమా తక్షణ సహాయం రూ.5 వేలరూపాయలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గొలగాని .నరేంద్ర కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు రాకోతు నర్సింగ్, టీడీపీ నాయకులు మారోజు సంజీవ్, ఎ.కోదండ,, రాజాగిరి రమణ, జి. పోలిరాజు, భీమామిత్ర పి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పమైన సమస్యలకు మండలంలోనే పరిష్కారం చేసుకోవాలి

### ఆర్డీవో విశ్వేశ్వరరావు



వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో విశ్వేశ్వరరావు

నర్సీపట్నం : స్వల్పమైన సమస్యలకు మండల కార్యాలయంలోనే పరిష్కారం చేసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వి. విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పాస్ పుస్తకాలు కావాలని, భూమి రికార్డుల మార్పుమని కొందరు ఆర్డీవోకు విన్నవించుకోగా ఇటువంటివి మండల కార్యాలయంలో తహశీల్దార్ చేస్తారన్నారు. ఆర్డీవో వద్దకు వచ్చిన దరఖాస్తును తహశీల్దార్‌కి పంపిస్తామని చెప్పారు. తహశీల్దార్ కార్యాలయంలో పరిష్కారం కానివి, డివిజన్ స్థాయిలో ఉన్న సమస్యలను తెలియజేయాలని చెప్పారు. రావికమతం మండలం చీమలపాడు గ్రామంలో గొలుగొండ మండలం కొంతలం గ్రామానికి చెందిన మజ్జి నూకరాజు తదితరులకు సంబంధించిన 34 సెంట్ల భూమిని కొంతలం గ్రామానికి చెందిన పైల రామునాయుడు ఇతరులు ఆక్రమించు కునే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో పోలీసువారికి ఫిర్యాదు చేయవలసిందిగా చెప్పారు. బలిఘట్టం గ్రామానికి చెందిన ముమ్మిడివరపు రాజేష్ బలిఘట్టం గ్రామంలో తనకు చెందిన ఐదు సెంట్ల భూమిలో నాలుగు సెంట్లు ట్వంటీ-20 గా నమోదైందని దాన్ని సరి చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. పలువురు కుటుంబ తగాదాలు భూమి తగాదాలపై ఫిర్యాదు చేసుకున్నారు.

## విత్తనాలు సక్రమంగా అందజేయాలి



విలేకర్లతో మాట్లాడుతున్న సూర్యచంద్ర

నాతవరం : ప్రభుత్వం రైతులకు విత్తనాలు సక్రమంగా అందజేయాలని లోక్‌జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజాన సూర్య చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం నాతవరం విత్తనాల సరఫరా కేంద్రం వద్ద రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. రైతులకు సరిపడా విత్తనాలు అందించకపోవడం దారుణమన్నారు. నాతవరం మండలానికి పూర్తిస్థాయి వ్యవసాయాధికారి లేకపోవ డంతో సహకార బ్యాంకు సిబ్బంది విత్తనాల పంపిణీలో తాత్సారం ప్రదర్శిస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి రైతులకు విత్తనాలు సరఫరా చేయాలని లేకుంటే వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



నాతవరం : నాతవరం మండలం వై.బి.అగ్రహారం గ్రామంలో సర్పంచ్ వనిమిన రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాలు, హోమాలు, ప్రత్యేక పూజల నడుమ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు లాలం అబ్బా రావు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ సరుకులు బయట మార్కెట్లో కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయబడుతున్న గుడ్లు బయట మార్కెట్లలోను, రెస్టారెంట్లలోను లభ్యమవ డంపై సీరియస్‌గా పరగణింపబడుతుందని సంబంధిత సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

సోమవారం కలెక్టర్ కార్యా లయంలో జిల్లా అధికారులకు కొన్ని సూచన లను జారీ చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధి కారులు, మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లినప్పుడు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసే నిత్యావసర సరుకులేమైనా బయట మార్కెట్లో కన్పించినట్లు తన దృష్టికి వస్తే అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, సిడిపిఓలు, కాంట్రా క్టర్లు మరియు సంబంధిత హోటళ్ళ సిబ్బంది పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి చిన్మయి దేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ అభ్యర్ధులకు నియామక ఉత్తర్వులను అందజేసిన

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : విభిన్న ప్రతిభావంతుల శాఖకు సంబంధించి బ్యాక్‌లాగ్ పోస్టుల కింద ఏడుగురికి జిల్లాలో గల వివిధ శాఖలలో భర్తీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సోమవారం అర్హులైన దివ్యాంగ అభ్యర్ధులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఆఫీసు సబార్డినేట్‌గా మంత్రి వర ప్రసాద్‌కు, బిసి వెల్ఫేర్ శాఖలో ప్యూన్‌గా పీతల పార్వతీదేవి, కుక్‌గా వానపల్లి శ్రీనివాస రావు, ఆంధ్రా మెడికల్ కాలేజిలో ల్యాబ్ అటెండెంట్‌గా అవుగెడ్డ నాగ రవిశంకర్, గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా చింతాడ ఝాన్సీరాణి, కిముడు చిరంజీవిలకు కలెక్టర్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసి జి.సృజన, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అప్పన్న గిరిప్రదిక్షణ ఏర్పాట్లపై అధికారులతో ఈఓ సమీక్ష



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనర్సింహస్వామి ప్రధాన ఉత్సవాలలో వక్కటైన సింహ గిరిప్రదిక్షిణ వొకటి ప్రతీఏటా ఆషాఢ పౌర్ణమినాడు ఈ ఉత్సవం నిర్వహిస్తారు ఈ నెల 26 ఈ ఉత్సవం జరగనున్న నేపథ్యంలో వివిద శాఖా అదికారులతో సింహాచలం ఆలయ ఈఓ కె.రామచంద్రమోహన్ సింహగిరిపై సోమవారం సమీక్ష నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ గత అనుభవాల రీత్యా ఈ సంవత్సరం భారీగా 10 లక్షల మంది భక్తులు ఈ ప్రదిక్షణలో పాల్గొంటారని అంచనావేస్తున్నామని అందుకు తగ్గట్టుగా దేవస్థానం, పోలీస్, జీవీఎంసీ, మెడికల్ అండ్ హెల్త్ శాఖలు వారి ఆధ్వ ర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ప్రదిక్షణంలో పాల్గొను భక్తులుకొరకు కొండ చుట్టూ 27 చోట్ల విశ్రాంతి తీసుకోవడానికి చైర్స్ ,కార్పెట్స్ ,మంచినీళ్లు ,మందులు డాక్టర్లను ఈ విశ్రాంతి టెంట్లు క్రింద ఏర్పాటుచేస్తున్నామని అలాగే వివిద స్వచ్ఛంద సంస్థలు సుమారు 200 స్టాల్లు వరకు ప్రసాదాలు పాలు మజ్జిగ మొదలగునవి ఏర్పాటుచేస్తున్నారని ఆలాగే 10 ప్రైవట్ అంబులెన్సు లు భక్తులకొరకు సిద్దంగా కొండచుట్టూ ఏర్పాటుచేస్తారని కొండపైన క్రిందన మెడికల్ క్యాంపులు భక్తులకు అందుబాటులో వుంటాయని ముఖ్యం గా 27 వ తేదీన గ్రహణం కారణంగా మధ్యా హ్నం 1 గంట వరకు మాత్రమే దర్శనం భక్తులకు లభిస్తుందని కనుక ముందురోజున 26 వ తారీకున ప్రదిక్షణకి ముందే దర్శనం చేసుకుని గిరిప్రదిక్షణకు బయల్దేరాలని తెలిపారు అలాగే కొండపైన ప్రదిక్షణ చేసే భక్తులకు ప్రాకారంభయటనుంచి ప్రదిక్షణ చేసే ఏర్పాటుచేశామన్నారు.

అప్పన్న రథం ప్రదిక్షణకు మద్యాన్నం 2 గంటలకు కొండ దిగువ తొలిపావంచా దగ్గర భయలు దేరు తుందని కనుక భక్తులు యావన్మంది ఈ గిరిప్రదిక్షణలో పాల్గొని జయప్రదం చేయలని కోరారు.

### వుయ్ కేర్ యు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం : వుయ్ కేర్ యు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తగరపువలస జడ్పీ హైస్కూల్ లో పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తుని ఎస్.ఐ అబ్దుల్ మరూఫ్ మాట్లాడుతూ వుయ్ కేర్ యు సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తుందని , అంతేకాకుండా ఈ రోజుల్లో ఇలాంటి స్ఫూర్తితో పనిచేసే వారు చాలా అరుదుగా ఉంటారని అన్నారు. మిగులు బోజనంను సేకరించి అనాద పిల్లలకే కాకుండా, ఎక్కడైనా పేదవారిని సైతం వదలకుండా వారిని వెతికి ఇవ్వడం ఎంతో సంతోషగా వున్నాదని. సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనాధలకు, అభాగ్యులకు ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం మరింక ఎందులో ఉండదని అన్నారు. వారికి భోజనం పెట్టినప్పుడు వారు తింటూ నావైపు ఆనందంగా చూస్తుంటే అదే నాకు పెద్ద ఆశీర్వాదమని అన్నారు. సేవలకు మెచ్చి వాహనం బహూకరించడం మరింత ఆనందంగా ఉందని అన్నారు.

మద్దిల శ్రీను 10వతరగతిలో వెనుక బడిన50మంది పిల్లలకు తన సొంత నిధులతో క్లాస్ టీచర్ ను పెట్టించినందుకం ధన్యవాదాలు తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీ మోహన్,సంస్థ అధినేత ఎ.ఎన్ రెడ్డి, వెంపాడ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం ( ప్రజావాణి 240 దరఖాస్తులు)

### డయల్ యువర్ కలెక్టర్‌కు 14 ఫోన్ కాల్స్

విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 240 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, ఎస్‌డిసిలు గోవిందరాజులు, సత్తిబాబు మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులకు పాల్గొన్నారు.



**డయల్ యువర్ కలెక్టర్‌కు 14 ఫోన్ కాల్స్:**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫోన్ కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. జాయింట్ కలెక్టర్ జి.సృజన ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు పుస్తకాలు పంపిణీ

భీమునిపట్నం : భీమిలి, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి పౌండేషన్ ఆధ్వర్యంలోఅక్ కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి పౌండేషన్ తరుపున చైర్మన్ కలిగొట్ల. శ్రీరామ చంద్రమూర్తి మున్సి పాలిటీ స్కూల్ లో చదువుచున్న 50 మంది పేద విద్యార్దులకు నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బానోజిరావు, శ్రీనివాస రావు, వి.శ్రీను,నాగిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెనూ ప్రారంభం



అనంతగిరి : అనంతగిరి మండలంలోని సోమవారం 12 గిరిజన సంక్షేమ పాఠశాల నూతన మెనూ ప్రారంభించడశీ జరిగిందని ATW సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వం విద్యార్థులు ప్రవేశ పెట్టిన మెనూ ఆదివారం నుండి అమలు చేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపీటీసీ దీసారి గంగ రాజు. మోసయా, రవీంద్ర, బాలికలు-2 ప్రధాన ఉపాద్యాయులు దయానిధి, వార్డెన్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గొయ్యలు సెంటర్ పరవాడ సబ్ స్టేషన్

### చోద్యము చూస్తున్న ఆర్అండ్‌బి అధికారులు

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ జంక్షన్ వద్ద మరియు మండల ఆఫీసు జంక్షన్ వద్ద గల రహదారి పూర్తిగా ధ్వంసమైంది. యలమంచిలి నుండి గాజువాక వెళ్ళే రహదారి సరిగ్గా మూడురోడ్లజంక్షన్ వద్ద గుంతలగా ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక గొయ్యను తప్పించే క్రమంలో మరోక గొయ్యలో పడతున్నారు. అరకిలో మీటరు పైగారోడ్డు అద్వానంగా ఉంది. ద్విచక్ర వాహనదారులు ఏమాత్రము అజాగ్రత్తగా వున్న ప్రమాదాలకు గురి కావల్సిందే. అంతేకాక వాహనాలు మరమ్మత్తులకు గురి అవుతున్నాయని వాహనచోదకులు గగ్గోలు పెడతున్నారు. ఇప్పటికైన ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేస్తారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అల్లూరి జన్మదినోత్సవాలు

### రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : ఈనెల 4వ తేదీన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అల్లూరి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా కేడిపేటలోని సీతారామరాజు పార్కులో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్క అతిక కార్యక్రమాలు అల్లూరి, అతని అనుచరుల కుటుంబ సభ్యులకు సన్మానాలు ఉంటాయన్నారు. ఆర్‌డిఒ ఆధ్వర్యంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ఉత్సవాల ఏర్పాట్లను చూస్తున్నారని తెలిపారు. జిల్లాకు అల్లూరి పేరు పెట్టాలంటూ నిరాహార దీక్షలు చేస్తామంటూ సీతారామరాజు సంఘాల పేరిట కొంతమంది ప్రకటనలు ఇస్తున్నారని మంత్రి పేర్కొంటూ భోగాపురం అల్లూరి పేరు పెట్టాలని విశాఖపట్నం రెండు జిల్లాల అయితే కొత్తగా ఏర్పడే జిల్లాకు అల్లూరి పేరు పెట్టాలని ఏనాడో తీర్మానించాం అన్నారు. పార్లమెంటులో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి చంద్రబాబునాయుడు లిఖితపూర్వకంగా కోరారన్నారు. ఈ రోజు అల్లూరి సేవకులమంటూ వచ్చినవాళ్లు ఇంతకుముందే ఎప్పుడైనా అల్లూరి స్మారకాల అభివృద్ధిలో భాగం పంచుకున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు మేరీవిజయకుమారి మొదటగా 50లక్షల నిధులను ఇచ్చి సూరి పార్కు అభివృద్ధికి పునాది వేశారన్నారు. ఆ తరువాత తమ ప్రభుత్వం అనేక అభివద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం విశాఖపట్నం పేరుతో ఉన్న జిల్లాను పేరు మార్చడం అంత సులభం కాదని, ప్రజా బాహుళ్యంలో నాటుకుపోయిన పేర్లను మార్చలేము అన్నారు. ఉదాహరణగా వైఎస్‌ఆర్ కడప, పీవీజీ విజయనగరం జిల్లాల పేర్లు మార్చినప్పటికీ వాడుకలో లేవని చెప్పారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, గాజువాక వారి కోర్టులో
E.P.129/2017, O.S.321/2015
Between:
మారెడ్డి ఈశ్వరరావు ...డిక్రీ హోల్డర్
And:
జంపా జగదీశ్వరరావు ...జె.డి.ఆర్
వేలం ప్రకటన
పై నెంబరు అమలు పిటీషనులో డిక్రీ బాకీ రాబట్టు నిమిత్తం పై J.Dr గారి యొక్క స్థిరాస్థిపై కోర్టు వారు 16-07-2018 తేదీన ఉ॥ గం॥ 10.30 ని.లకు పై కోర్టులో బహిరంగ వేలం వేయుదురు. కావున ఆసక్తి గలవారు హాజరై వేలంలో పాల్గొనగలరు.
షెడ్యూలు ఆస్థి వివరం : విశాఖపట్నం జిల్లా, గాజువాక జాయింట్ సబురి యిలాక గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన మింది గ్రామం తాలూకు సర్వే నెం.33రులో చేరిన మింది ఏరియాలో గల 120 చ॥గ॥లు లేక 100.33 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం అందలి డోర్ నెం.2-29-134రు అసెస్మెంట్ నెం.520100108800-5798 గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. రేకుల షెడ్డుగా గల యావత్తు స్థిరాస్తికి హద్దులు:
తూర్పు : మచ్చా శ్రీరాములు గారి ఖాళీ స్థలం,
దక్షిణం : 4 అడుగుల రోడ్డు,
పడమర : 10 అడుగుల మున్సిపల్ రోడ్డు,
ఉత్తరం : మజ్జి రామమూర్తి గారి డాబా ఇల్లు.
డిక్రీ హోల్డర్ విలువ : రూ.10,00,000/-
అమీన్ విలువ : రూ.15,00,000/-
పై హద్దులు మధ్యస్థమైన ఆస్థి ఈ అమలు వేలం ఆస్థి అయి ఉన్నది.
N.SIVA PRASADA RAO, B.A.,B.L
Advocate, 17-51/1, Old, Gopalapatnam,
Visakhapatnam Dist. - 530027.
Cell : 9848876959

# జగన్‌కు జనం నీరాజనం

## పులకించిన గౌతమీ గోదావరి



యానాం/తాళ్లరేవు : జిఎంసి బాలయోగి వారధిపై నుండి ప్రజా సంకల్పయాత్రలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు నిరాజనం పట్టారు. సోమవారం ఉదయం రోడ్లు, బ్రిడ్జి 216 జాతీయ రహదారిలో జనం బారీఎత్తున తరలిరావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముమ్మడివరం నియోజకవర్గంలో తాళ్లరేవు మండలంలోని గౌతమీగోదావరి బ్రిడ్జిపై నుండి తాళ్లరేవు మండలంలోనికి ప్రవేశించినపుడు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు దున్నా జనార్ధనరావు, కుడిపూడి శివన్నారాయణ, మండల వాణిజ్యవిభాగ కన్వీనర్ టిల్లపూడి నాగేశ్వరరావు, వైఎస్ఆర్ సిపి మండల అధ్యక్ష కార్యదర్శులు భైరవమూర్తి, ఆర్ గంగాధర్‌లు పూలమాలలతో స్వాగతం పాలికారు. యానాం పరిసరప్రాంతాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి జగన్‌కు బ్రహ్మరథం పట్టారు. 203 రోజులుగా పాదయాత్ర చేస్తున్న జగన్‌మోహన్‌ను కలేసేందుకు కరచాలనం చేసేందుకు అడుగడుగునా యువత ఉత్సాహం చూపించారు. మహిళలు తిలకం దిద్ది, పూలమాలలు, బొకేలతో ఆయనకు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. జగన్‌తో ముచ్చటించేందుకు జనం ప్రయత్నించినప్పటికీ సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో సాధ్యంకాలేదు. జగన్‌ను యానాంకు చెందిన పలు పార్టీనాయకులు పూలమాలలు దుశ్శాలవలతో సత్కరించి దిగ్విజయంగా పాదయాత్ర ముగించాలని ఆశీర్వదించారు. సుంకరపాలెం పంచా యతీలో ముమ్మడివరం వైఎస్ఆర్‌సిపి ఇన్‌ఛార్జి పొన్నాడ సతీష్‌కుమార్ జగన్‌కు వాణిజ్య విభాగ కన్వీనర్ టిల్లపూడి నాగేశ్వరరావును పరిచయంచేసి పార్టీకి చేస్తున్న సేవలను వివరించడంతో జగన్ టిల్లపూడితో కరచలనం చేసి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని తమ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే సముచిత స్థానం కల్పిస్తానని ఎప్పటికప్పుడు పార్టీ కార్య క్రమాలు తనకు తెలియజేయాలని ఆయనతో ముచ్చటించారు. అక్కడ నుండి యింజురం, కోలంక మీదుగా ద్రాక్షారామం వరకు పాత యాత్ర కొనసాగింది. ఈయన వెంట జిల్లా వైఎస్ఆర్ సిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏపీ ట్రాన్స్‌కో యూనియన్ అధ్యక్షులుగా జె.శ్రీనివాసనాయక్






విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ ఆరిలోవ సెక్టార్-5 ఆపరేషన్ కాలనీ ప్రాంతానికి చెందిన జె.శ్రీనివాస్ నాయక్ ఏపీ ట్రాన్స్‌కోలో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తున్నారు. గాజువాక ఏపీ ట్రాన్స్‌కో సొసైటీ భవనంలో ఏపీఈఈ రీజియన్ గాజువాక ఆరవ కౌన్సిలర్ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏపీఈఈ యూనియన్ జనరల్ కార్యదర్శి వివిఎన్ఆర్‌కె. గణపతి, అదనపు కార్యదర్శి జివి శేఖర్, ఏపీడీసీఎల్ డిస్కం అధ్యక్షులు జెఆర్ ప్రసాద్ హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ 1999 తరువాత నియమించబడిన ఉద్యోగులందరికీ జీపీఎఫ్ విధానాన్ని అమలుపర్చాలని పరిమితి లేని వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. సంస్థ అంతర్గత సామర్థ్యం పెంచేందుకు తక్షణమే క్షేత్రస్థాయిలో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, డ్రైవర్ పోస్టులను తక్షణమే కాంట్రాక్టు కార్మికులకు భర్తీచేయాల్సిందిగా కోరారు. అనంతరం కార్మిక సమస్యలను ఎదుర్కొనేందుకు వారి కోసం అహర్నిశలు పాటుపడేందుకు నూతన కార్య వర్గాన్ని ఏర్పాటు చేయడమైందని తలిపారు. ఏపీ ట్రాన్స్‌కో విశాఖ పట్నం గాజువాక రిజిస్టర్ నె. -1104 గుర్తింపబడిన రీజనల్ యూనియన్ అధ్యక్షులుగా జె. శ్రీనివాస్ నాయక్‌ను ఎన్నిక చేశారు. కార్యదర్శిగా ఎం. వాసుదేవ రావు, కోశాధికారిగా ఆర్. రామచంద్ర రావు, కార్యవర్గ సభ్యులుగా మిగతావారిని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు జె. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వారి వెంటే ఉండి సమస్యపై పోరాడతానని అన్నారు. ఈ పదవికి సహకరించిన తోటి కార్మికులకు, పై అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మునిసిపల్ ఎన్నికల నిర్వాహణకు సన్నాహాలు

### - గవర్నర్ కిరణ్‌బేడి

యానాం: కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో మునిసిపల్ ఎన్నికల నిర్వాహణకు పాలనాయంత్రాగం అన్ని ప్రయత్నాలు చేస్తుందని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి తెలిపారు. మన్నాడిపేట పంచాయతీలోని సొంబుపేట గ్రామంలో ప్రజా సమస్యలు పరిశీలించడానికి వెళ్ళిన కిరణ్‌బేడి ప్రజలతో మాట్లాడుతూ స్థానిక సంస్థలకు మున్సిపాల్టీలకు ఎన్నికలు జరపమంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీచేసిందని, పాలనావిభగం ఇందుకు సంబందించిన సన్నాహాలు చేపట్టవలసి ఉందన్నారు. గ్రామపంచాయతీ లేనందునే ప్రజా సమస్యలు పరిష్కరం కావడంలేదన్నారు. పుదుచ్చేరిలో గడిచిన 7 ఏళ్ళనుండి మున్సిపల్ ఎన్నికలు జరగడంలేదు , 38 ఏళ్ళ దీర్ఘకాలం తరువాత 2006లో ఎన్నికలు నిర్వహించగా 1130 మందికి ప్రజా ప్రతినిధులుగా ఎంపికయ్యే అవకాశం దక్కింది. అయిదు మున్సిపాలిటీలు, 10 కమ్యూన్ పంచాయతీలు, 98 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. తిరిగి ఇప్పుడు ఎన్నికల నిర్వాహణకు ప్రయత్నాలు మొదలయ్యాయి.

## విద్యుత్ సమస్యలు పరిష్కారించాలి



అచ్యుతాపురం: మత్స్యకార గ్రామమైన పూడిమడక పంచాయతీ పరిధిలో 15 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన విద్యుత్ కెబుల్ వైర్లు వలన తరుచు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, కొత్త విద్యుత్ వైర్లు వేయాలని సోమవారం మీకోసంలో విద్యుత్ ఎడిఈ రామకృష్ణకు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదు చేసిన వారిలో చోడిపల్లి అప్పారావు (మాజీ ఉపసర్పంచ్), చేపల వెంకటరమణ (మాజీ సర్పంచ్), మేరుగు అప్పలనాయుడు చోడిపల్లి పెంటయ్య తదితరులు ఉన్నారు.

## ఈ నెల 8లోగా ఇంటింటి సర్వే పూర్తి కావాలి

### నీతి అయోగ్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష



విశాఖపట్నం : నీతి అయోగ్ ద్వారా అమలు చేయబడుతున్న ఆస్పిరేషనల్ జిల్లాల పథకం క్రింద విశాఖపట్నంలో పలు పథకాలకు నమోదైన లబ్ధిదారులను ఇంటింటింకి వెళ్లి గుర్తించే కార్యక్రమం ఈ నెల 8లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఆయన చాంబర్‌లో ఎక్స్‌టెండెడ్ గ్రామ స్వరాజ్‌యోజన (ఇజిఎస్‌ఎ) క్రింద చేపడుతున్న 7 ప్లాగ్ షిప్ పథకాలపై సమీక్షంచారు. వీటిని పరిశీలించడానికి నీతి అయోగ్ సంయుక్త కార్యదర్శి జిల్లా పర్యటనకు విచ్చేయనున్నారని ఈ లోపల గ్రామాల వారీగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. జనధన్ యోజన ఖాతాలను, చంద్రన్న బీమా క్రింద నమోదు అయినవారిని, బిపిఎల్‌కు చెంది ఇంకా నమోదుకానివారి వివరాలు సర్వేచేసి పోర్టల్‌నందు అప్‌లోడ్ చేయాలన్నారు. అదే విధంగా ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 2 సంవత్సరాల లోపు పిల్లలకు ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి కూడా ఈ నెల 8లోగా ఇంటింటి సర్వే పూర్తిచేయాలన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యప్రణాకాధికారి రామశాస్త్రి, డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, లీడ్ జిల్లా మేనేజర్ మూర్తి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ దేవి విద్యుత్ శాఖ ఎస్.ఇ. తదితరులు హాజరైనారు.

## అప్రోచ్ రోడ్ల మంజూరుకు కొత్త నిబంధనలు

### రెండు రోజుల్లో చెక్ లిస్టులివ్వాలి -జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: లే అవుట్లకు అప్రోచ్ రోడ్లు, కల్వర్టుల మంజూరుకు ప్రభుత్వం జిఒ నెంబర్ 571 ద్వారా కొత్త నిబంధనలను రూపొందించిందని, ఆ నిబంధనలకు లోబడి ఉడా, ఇరిగేషన్, జీవిఎంసి. పి.ఆర్. రెవెన్యూ శాఖలు చెక్ లిస్టులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్లకు అప్రోచ్ రోడ్లను మంజూరుచేసి శాఖలు అన్నీ తమతమ చెక్ లిస్టులను ఇచ్చినపిదప కామన్ చెక్ లిస్టును రూపొందించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తులు మీ సేవా ద్వారానే పరిశీలించాలని మంజూరుకు జస్టఫికేషన్ ఉండలన్నారు. రెండు రోజుల్లో 5 శాఖలవారు చెక్‌లిస్టులను పంపాలన్నారు.

ఈ సమావేశంలో జేసీ జి.సృజన, ఉడా విసి బసంత్‌కుమార్, ఆర్డీఓలు సూర్యకళ, విశ్వేశ్వం రావు, తేజ్ భరత్, ఉడా ఎస్టేటు అధికారి మురళి, జీవిఎంసి అధికారులు హాజరైనారు.

## యోగా పోటీలలో విద్యార్థుల ప్రతిభ

యానాం: కృష్ణాజిల్లా స్టూడింట్ ఒలింపిక్ అసోసియేషన్ మచిలీపట్నంలోని అంబేద్కర్ భవనలో నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి యోగా ఒలింపిక్ పోటీలలో యానాం విద్యార్థులకు బంగారు పతకాలు సాధించినట్లు వైసిపి యోగా సెంటర్ శిక్షకుడు పేర్ని ఆదినారాయణమూర్తి తెలిపారు. స్థానిక ఎర్రాగార్డెన్స్‌లోని పిరిమిడ్ ధ్యానమందిరం కేంద్రంగా నిత్యం విద్యార్థులకు, పెద్దలకు యోగా శిక్షణ కల్పిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అండర్ 8 విభాగంలో డేగల లహరి పసిడి పతకం, అండర్ 12 విభాగం పి. కౌసిక వెండిపతకం, ఎం వెంకటేశ్వరి కాంస్య పతకం, అండర్ 17 విభాగంలో పి.అభిరాం వెండి, బి. విజయ్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. విజేతలను ద్యానమందిరం నిర్వాహకులు కాపుగంటి సూర్యనారాయణమూర్తి, చికట్ల సత్యనారాయణమూర్తి, ఎంవిజిఎస్ శర్మ, అభినందించారు. రాష్ట్ర పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు అంతా ఈ నెల 9 నుండి 12 వరకు జాతీయ స్థాయిలో పంజాబ్‌లో జరిగే పోటీలకు ఎంపికయ్యారని ఆగస్టులో జరిగే పుదుచ్చేరి యోగా పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## యూనిఫారంకై ఎదురుచూపులు

పెద్దాపురం: ఈ సంవత్సరం రావలసిన యూనిఫారం దుస్తులు రాకపోవడంతో విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పెద్దాపురం పట్టణంలో 28వార్డులో 2 ఉన్నత, 3 యూ.పి, 21 ఎలిమెంటరీ పాఠశాలలు, 3 ఎయిడెడ్, ఒకటి నర్సరీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 5500 మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుతున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది మునిసిపల్ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరడంజరిగింది. వీరికి ఈ ఏడాదికి చెందిన యూనిఫారం దుస్తులు అందక, పాతదుస్తులనే ధరించి పాఠశాలకు రాగ, నూతనంగా చేరినవారు సాధారణ దుస్తులతో పాఠశాలకు వస్తున్నారు. మండలంలోగల 23 గ్రామాలలో 7 ఉన్నత, 7 యూపీ 33 ప్రాథమిక పాఠశాలలో సుమారు 17వేల మంది విద్యనభ్యసిస్తున్నారు. మండలంలో కూడ ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.

## డాక్టర్స్ డే సందర్భంగా బెన్నబాబుకు ఘన సన్మానం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో డాక్టర్స్ డే సందర్భంగా స్ధానిన ఆర్.ఎం.పి వైద్యుడు బెన్నబాబును వనిత క్లబ్ మరియు వాసవి క్లబ్ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రమేష్,సెక్రటరీ రాజేష్,రామ్ కుమార్,మురళి మరియు వనితా క్లబ్ ప్రెసిడెంట్ నేతి.మమత,సెక్రటరీ రాధ,లక్ష్మి,అన్నపూర్ణ, సత్య,కుమారి,చక్రవర్తి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



కొయ్యూరు: కొయ్యూరు మండలం గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడు బంజరు భూమి, ఉపాధి బకాయిలు, మరుగుదొడ్ల బిల్లులు మంచినీరు, రోడ్డు మారుమూల ప్రాంతాలకు పాఠశాలలు లేని చోట పాఠశాలలు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.సూరిబాబు మాట్లాడుతూ గిరిజన సంఘం యాత్రలు సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కువగా గ్రామాల్లో పోడు, బంజరు భూమి సమస్యలు ఉన్నవి, అనేక సార్లు జన్మభూమి మీ భూమిలో దరఖాస్తులు చేసినప్పటికీ పట్టాలు మంజూరు కాలేదన్నారు. గిరిజనులు విద్య, వైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యదోరణి చేస్తున్నాందని, ఎసిడిమిక్ సీజన్ మొదలైందన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డయేరియా, మలేరియా, పచ్చకామెర్లు వచ్చి మృతి చెందుతున్నారన్నారు. స్పెషల్ డిఎస్సీ వెంటనే పెట్టాలని, మెడికల్ కాలేజీ, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ వారికి దరఖాస్తులు, మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు వై.అప్పల నాయుడు, గిరిజన సంఘం నాయకులు వంజరి వెంకటరమణ, శ్రీను, కె.రాంబాబు, రాజుబాబు, జంపా మల్లేస్, బంగారంపేట రాజు, ప్రజలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడి ఒకరు మృతి

కొయ్యూరు : మండలంలోని అంతాడ పంచాయతీ టింకెల పణుకులు నివాసి మచ్చల హనుమంతరావు(40) చెట్లపై పడి మృతి చెందాడు. గురువారం తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు పడిపోగా చింతపల్లి ఆసుపత్రికి తరలించగా అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. అయితే సోమవారం చికిత్స పొందుతూ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## 'త్సవటపల్లి'కి వైసిపిలో సముచిత స్థానం మాజీ ఎంపి సుబ్బారెడ్డి హామీ

అమలాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్సవటపల్లి నాగభూషణానికి పార్టీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తానని మాజీ ఎంపి వై.వి.సుబ్బారెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిసింది. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సుబ్బారెడ్డి కోరారు. జగన్ పాదయాత్ర సందర్భంగా చెయ్యేరులో నాగభూషణం స్వగృహానికి వచ్చిన సుబ్బారెడ్డి ఈ మేరకు విజ్ఞప్తి చేసారు. నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌లు ముమ్మిడివరం కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. వైసిపి రాష్ట్ర నాయకులు యేడిద చక్రపాణిరావు, భూపతిరాజు సుదర్శనబాబు పొన్నాడ సతీష్‌తో నాగభూషణం కలిసి ఎప్పటిలాగే పార్టీకి సేవలందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వ్యవహార శైలితో తాను విసిగిపోయానని, పార్టీకి ద్రోహం చేయనని, తన ఓటు వైసిపికే వేసి స్తబ్దతగా ఉంటానని తేల్చి చెప్పారు.

## చల్లా రమణమ్మకు ఘన సన్మానం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీమతి చల్లా.రమణమ్మ 1981వ సంవత్సరం నవంబర్ నెలలో ఉద్యోగము పొందినప్పటి నుంచి శ్రీ స్వామివార్కి సేవ చేస్తూ, అటు కుటుంబ సభ్యులను పోషిస్తూ ఇటు కుటుంబంలో కాని, స్వామివారి సన్నిధిలో కానీ ఎటువంటి విభేదాలు లేకుండా తన శేష జీవితాన్ని శ్రీ స్వామివార్ని సేవచేస్తూ శనివారము (30-6-2018) పదవీ విరమణ పొందిన ఆమెను దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర, ఆలయ అధికారులు మరియు కుటుంబ సభ్యులు కుమారుడు చల్లా.నాని, కోడలు మణి,కూతురు పి.లక్ష్మి(తాయారు), అల్లుడు శ్రీనివాసరావు, మనవడు వర్ధన్, అనిల్, శేఖర్ మరియు మనవరాలు సౌజన్య, దీపిక తదితరులు శ్రీమతి చల్లా.రమణమ్మను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా చల్లా.రమణమ్మ మాట్లాడుతూ శ్రీ స్వామివారి సన్నిధిలో పనిచేయడము నా పూర్వ జన్మ సుకృతము అని తెలిపారు.

# బుల్లెట్ రైలు కాదు.. రైల్వేలు మెరుగుపడాలి

## మెట్రో మ్యాన్ శ్రీధరన్

దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బుల్లెట్ రైలు ప్రాజెక్టును ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) విశ్రాంత అధికారి ఈ శ్రీధరన్ విమర్శించారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా మోదీ ఈ బుల్లెట్ రైలును ప్రారంభించి ఎంతో మందికి ఉద్యోగాలు కల్పించాలని భావిస్తున్న సంగతి తెలిసిందే. దేశంలో మెట్రో రైలు వ్యవస్థకు సంబంధించి ప్రమాణాలను నిర్దేశించేందుకు ఏర్పాటు చేసిన కమిటీకి హెడ్‌గా శ్రీధరన్‌ను నియమించిన వారం రోజుల్లోనే ఆయన బుల్లెట్ రైలుపై ప్రతికూలంగా మాట్లాడడం గమనార్హం. మెట్రో మ్యాన్‌గా పేరున్న శ్రీధరన్ దిల్లీ మెట్రోకు 1995 నుంచి 2012 వరకు డైరెక్టర్‌గా పనిచేశారు.

బుల్లెట్ రైళ్లు ఉన్నత వర్గాలకు మాత్రమే ఉపయోగపడుతుంటాయి. ఇది చాలా ఖరీదైనది. సామాన్య ప్రజలు ఈ భారం భరించలేరు. భారత్‌కు ప్రస్తుతం ఆధునికమైన, పరిశుభ్రమైన, వేగవంతమైన, సురక్షితమైన రైల్వే వ్యవస్థ కావాలి అని శ్రీధరన్ ఓ మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మోదీ హయాంలో రైల్వేలు అభివృద్ధి చెందాయి. ఇంజిన్లు, రైళ్లు, స్టేషన్ల దగ్గరి నుంచి ఆహారం, టికెట్ బుకింగ్స్ వరకు అన్నింట్లోనూ మార్పులు వస్తున్నాయి. అయితే భారత రైల్వేలు చాలా వేగంగా అభివృద్ధి చెందాయంటే నేను అంగీకరించను. బయో టాయిలెట్స్ కాకుండా మిగతా విషయాల్లో సాంకేతిక అప్‌గ్రెడేషన్ లేదు. వేగం పెరగలేదు. చాలా వరకు ప్రముఖ రైళ్లలో సగటు వేగం తగ్గింది. వేళకు రావు. తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. ప్రమాదాల సంఖ్య తగ్గట్లేదు. చాలా మంది ట్రాక్‌లపై చనిపోతున్నారు. లెవల్ క్రాసింగ్‌ల వద్ద, సబర్బన్ స్టేషన్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. దాదాపు ఏడాదికి 20వేల మంది ట్రాక్స్‌పై ప్రాణాలు కోల్పోతున్నారు. భారత రైల్వే అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే 20ఏళ్లు వెనక ఉన్నట్లు అనిపిస్తుంది అని శ్రీధరన్ పేర్కొన్నారు.

ఇప్పటికే బుల్లెట్ రైలు ప్రాజెక్టు బడ్జెట్, రైలు వినియోగం విషయంలో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. అయితే ప్రాజెక్టు విషయంలో బహిరంగంగా వ్యతిరేకత వ్యక్తంచేసిన తొలి నిపుణుడు శ్రీధరన్. అయితే ఆయన మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో మాత్రం సానుకూలంగా స్పందించారు. మెట్రో సర్వీసుల ప్రామాణీకరణ, దేశీయాకరణ కోసం తాను చాలా కాలంగా కృషి చేస్తున్నానని, దీని వల్ల ధర తగ్గుందని అన్నారు. ఇది ప్రజలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. మెట్రో కోచ్‌లు, ఇతర భాగాలు దేశీయంగా తయారు చేసుకోవచ్చన్నారు. మెట్రోను మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్ట్‌గా మార్చాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

మోదీ ప్రభుత్వం జపాన్ సహకారంతో ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు 17 బిలియన్ డాలర్ల విలువ చేసే బుల్లెట్ రైలు ప్రాజెక్టు చేపట్టిన సంగతి తెలిసిందే. 2022 ఆగస్టు నాటికి ప్రాజెక్టు పూర్తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఇన్‌చార్జ్ ఆర్టీవోగా ఆర్‌సి హెచ్ శ్రీనివాసరావు నియామకం

అనకాపల్లి .. అనకాపల్లి ఇన్‌చార్జ్ ఆర్టీవోగా ఆర్‌సిహెచ్ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈమేరకు డిటిసి నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు సోమవారం ఇన్‌చార్జ్ ఆర్టీవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇంతవరకు ఆర్టీవోగా విధులు నిర్వహించిన ఎఎహెచ్ ఖాన్ ఈనెల 30 వ తేదీన పదవీవిరమణ చేసిన సంగతి తెలసిందే. ఈసందర్భంగా అనకాపల్లి రైతు భారతి కళ్యాణమండపంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న డిటీసీ ఇన్‌చార్జ్ ఆర్డీవోగా ఆర్‌సిహెచ్ శ్రీనివాసరావును నియమిస్తున్నట్టు తెలిపారు. ఆర్టీవోగా సుదీర్ఘ కాలం పనిచేసినా ఖాన్ పదవీ విరమణ చేసినప్పటకీ ప్రజల మన్ననలను పొందారని, ఉద్యోగిగా, విధి నిర్వాహణలో భాద్యతగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని, ప్రజలే కాదు, పై అధికారులు, మన్ననలు అందుకున్నారని డీటీసీ అన్నారు. పదవి వీరమణ చేసిన, ఖాన్‌ను పలువురు సత్కరించి అభినందనలు తెలియజేసారు.

## స్థిర నివాసం ఏర్పరుచుకున్న గుడివాడ

అనకాపల్లి : అనకాపల్లి శాసన సభకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు సిద్దపడుతున్న ఆపార్టీ నాయకుడు గుడివాడ అమర్‌నాధ్ ఆదివారం అనకాపల్లిలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. గాజువాక నియోజకవర్గం మింది ప్రాంతానికి చెందిన అమర్‌నాధ్ ఇక అనకాపల్లి నుండే తన కార్యక్రమాలను నిర్వహించేందుకు అనుగుణంగా గాంధీ నగరంలోని ఇంటిని అద్దెకు తీసుకుని, గృహ ప్రవేశం చేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీ, యువజన నాయకులు జాజుల రమేష్ దంతులూరి శ్రీధర్ రాజు, పిడి గాంధి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సానుకూలతో స్పందించండి: జిల్లా కలెక్టర్



విజయనగరం: మీ కోసం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు త్వరితగతిన పూర్తిచేయాలని కలక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిర్యాదుదారుల, వినతులను సానుకూల దృకపధంతో పరిష్కరించాలని పరిష్కరించిన దరఖాస్తులు ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయాలని సూచించారు. సోమవారం 165 దరఖాస్తులు అందాయి. అందులో ముఖ్యంగా భూ సమస్యలు, రుణాలు మంజూరు, సింఛన్లు తదితర దరఖాస్తులున్నాయి. కంటోన్మెంట్‌లోని సెయింట్ అన్స్ పాఠశాలలో దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్న 20 మంది విద్యార్ధినీలకు అంధత్వ నివారణ సంస్థ ద్వారా అందించిన కళ్ళద్దాలను కలెక్టర్ పంపిణీ ఏశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్‌ఓ జె.వెంకటరావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు:

### జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యధ విభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 20 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. ఈ ఫిర్యాదులలో అధిక శాతం భూతగాదాలకు సంబంధించినవిగా వచ్చాయి. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ జి.పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు జి. రామకృష్ణ, వై.వి. శేషు, పిఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉండేది

# హెూమియో వైద్యం

### - డాక్టర్ గాడిప్రసాద్

విజయనగరం: అందరికీ అందుబాటులో ఉండేది హెూమియో వైద్యం అని డాక్టర్ గాడిప్రసాద్ అన్నారు. హెూమియో వైద్య పితామహుడు హానిమాన్ వర్ధంతిని పురస్కరించుకుని ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 1755లో జన్మించిన హానిమాన్ తొలుత అలోపతి వైద్యం చేసేవారని, తదుపరి కాలంలో ఆయన హెూమియో వైద్య విధానాన్ని కనిపెట్టి సామాన్యులకు వైద్యాన్ని చేరువ చేసారని, ప్రజలకు సేవచేసేందుకు వైద్య వృత్తిదోహదపడుతుందని కాబట్టి నేటి విద్యార్ధులు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి వైద్యవృత్తిలోకి ప్రవేశించేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హెూమియో వైద్య విధి విధానాలను విద్యార్ధులకు విశదీకరించారు.

అనంతరం క్లబ్ గరవ్నర్ సముద్రాల గురుప్రసాద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, విజయనగరం రైల్వే స్టేషన్ మేనేజర్ ఓంకారమూర్తిలు గాడిప్రసాద్‌ను సత్కరించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పరిష్కారాలపై నివేదిక ఇవ్వండి

### అధికారులకు ఎస్పీ ఆదేశాలు

విజయనగరం: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన వ్యధ విభాగంలో అధికశాతం ఫిర్యాదులు భూతగాదాలకు సంబంధించి వచ్చాయి. వాటిని తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదులను అందజేశారు. సుమారు 20 ఫిర్యాదు నమోదు కాగా అందులో అధిక శాతం భూ తగాదాలు ఉండటం విశేషం. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జి.పాలరాజు నిర్వహిస్తూ ఫిర్యాదుల పరిష్కారం అనంతరం వాటి నివేదిక కూడా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు జి.రామకృష్ణ. వై.వి.శేషు మరియు పిఆర్ఓ పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

## ఎబిసి కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్‌సూర్య



విజయనగరం : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని ఎబిసి కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య వెల్లడించారు. సోమవారం టిడిపి కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈఏడాది కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్పొరేషన్‌లో అంతర్భాగంగా ఏర్పాటు చేసిన సొసైటీ ద్వారా బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లో కార్పొరేషన్‌కు 75 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేటాయించారని అన్నారు. ఇంతవరకు కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల క్రింద 97వేల మందికి లబ్ధిచేకూరిందన్నారు. విదేశీ విద్య, భారతీ విద్యాపథకం ద్వారా విద్యార్ధులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. కశ్యప పథకం క్రింద వృద్ధులకు వెయ్యి రూపాయల పించన్ అందిస్తున్నామన్నారు. ఏ ఆదరణ లేని మహిళలకు వెయ్యి రూపాయల పింఛను అందిస్తున్నామన్నారు. క్రెడిట్ సొసైటీ ఇంతవరకు ఏడు శాఖలను రాష్ట్రంలో నెలకొల్పిందని మరో ఏడు శాఖలు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. 40వేల మంది షేర్ హెూల్డర్స్ కలిగివున్న ఈ సొసైటీని మరింత విస్తరించి లక్ష మందికి సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. బ్రాహ్మణుల్లో ఆటోమొబైల్ రంగంలో ఉన్నవారికి స్వయం ఉపాధి క్రింద సబ్సిడీపై కార్లు అందించనున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాతే దేశంలో ఎక్కడా లేనివిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని మీకోసం పాదయాత్రలో బ్రాహ్మణ సమాజానికి ఇచ్చిన మాటను చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని ఇరుకున పెట్టి రాజకీయంగా లబ్ధిపొందేందుకు బిజెపి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. బిజెపి విసిరిన బంతి తిరిగి వారికే తగిలిందన్నారు. తెలుగువారు ముందు వారి ఆటలు సాగవని హెచ్చరించారు. రానున్న కాలంలో కూడా బ్రాహ్మణులు టిడిపికి అండగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా ప్రతినిధులు పేరి రామయ్యపంతులు, జంధ్యాల బుచ్చిబాబు, భోగాపురం వాయునందన శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన జిల్లాలోని వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయన విజయనగరం ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రజలకు సుపరిపాలన అందిస్తాం...

# జనసేనను గెలిపించండి



విజయనగరం: ఐదేళ్లు పాలించే అవకాశం జనసేనకు ఇవ్వాలని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలను కోరారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఎస్.కోట (శృంగవరపుకోట)లోని దేవి గుడి జంక్షన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. కొన్ని రోజుల క్రితం వరకు ఉత్తరాంధ్రలో జనసేన పోరాట యాత్ర సాగగా.. రంజాన్ పర్వదినం నేపథ్యంలో విరామం ప్రకటించిన పవన్ సోమవారం నుంచి మళ్లీ తన యాత్రను ప్రారంభించారు.

**రెచ్చగొడుతున్నానా?**

ఐదేళ్ల పాటు పాలించే అవకాశం జనసేనకు ఇస్తే మళ్లీ ఎప్పటికీ తమనే ప్రజలు కోరుకునేలా పరిపాలన అందిస్తామని పవన్ స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రను టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే.. రెచ్చగొడుతున్నారని అంటున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు.

**బాబు వచ్చారు.. జాబేది?**

నిరుద్యోగంతో ఉత్తరాంధ్ర కొట్టుమిట్టాడుతోందని.. బాబు వస్తే జాబు వస్తుందన్నారు.. కానీ నిరుద్యోగులకు కాకుండా తన కొడుక్కి మాత్రమే జాబు ఇచ్చారని ఎద్దేవా చేసారు. నిరుద్యోగభృతి కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలని అన్నారు.

**అభివృద్ధి శూన్యం**

శృంగవరపు కోటలోని రైల్వే బ్రిడ్జి కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయాల్సిన పరిస్థితి ఉత్తరాంధ్రలో ఉందని... ఇక్కడ మొత్తం 35 సంవత్సరాలలో 30 సంవత్సరాల పాటు టీడీపీ అధికారంలో ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యమని పవన్ మండిపడ్డారు. పోలవరం, పట్టిసీమకు డబ్బులుంటాయి కాని, ఉత్తరాంధ్ర సాగు నీటి ప్రాజెక్ట్‌లకు మాత్రం డబ్బులుండవని మండిపడ్డారు. ఇక్కడే గిరిజన గ్రామాలు చాలా ఉన్నాయి.. అవి అన్నీ కూడా వెనకబాటుతనంతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు.

**అల్లాడుతున్నా పట్టించుకోరు..** అంగన్వాడి కార్మికులతో సహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి రూ. 5, 6 లక్షలు లంచాలుగా టీడీపీ నేతలు దండుకోవడం దారుణమని పవన్ మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో పరిశ్రమల కోసం వేల ఎకరాలు తీసుకుంటారు.. కానీ, ఆ తర్వాత పరిశ్రమలు ఉండవు... ఉత్తరాంధ్ర వాసులకు ఉద్యోగాలు ఉండవని ఆయన ఆరోపించారు. తాటిపూడి రిజర్వాయర్ నీటి కోసం విజయనగరం జిల్లా రైతులు అల్లాడుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.

**డబ్బు మీద వ్యామోహం లేదు..**

జోన్ లేదు.. గీన్ లేదు అని కొందరు ఎంపీలు మాట్లాడుతుండటం విచారకరమని పవన్ అన్నారు. పతంజలీ ఫుడ్ పార్క్, జిందాల్ కోసం జిల్లాలో వందల ఎకరాలిచ్చారు.. కానీ, కంపెనీలు లేవు.. రైతులకు సాగు భూమీ లేదని ఆయన అన్నారు. తనకు డబ్బు మీద వ్యామోహం లేదని... ఆకాంక్ష ఉందని తెలిపారు. వైజాగ్‌లో ఉత్తరాంధ్ర వారు కంపెనీ పెడితే 3కోట్లు ఎకరా.. అదే... చంద్రబాబు సన్నిహితులకు మాత్రం 35 లక్షలకే ఎకరా కట్టబెట్టారని ఆయన మండిపడ్డారు.

**ఒక్కసారి అవకాశమిస్తే..** ఉత్తరాంధ్రలో కూడా అమరావతిలా అభివృద్ధి జరగాలి. 5 సంవత్సరాలు జనసేనకి అండగా నిలబడండి... జీవితాంతం జనసేన మీకు తోడుగా ఉండేట్లు చేస్తాం' అని పవన్ ఉద్వేగంతో మాట్లాడారు. గజం తీసుకొని వెయ్యిగజాలు మైనింగ్ చేస్తున్నారని పవన్ ఆరోపించారు. ప్రభుత్వమే రియలెస్టేట్ కంపెనీలా మారుతోందని ధ్వజమెత్తారు. 20 వేల మంది సాక్షరభారత్ ఉద్యోగులను ప్రభుత్వం రోడ్డున పడేసిందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం ఎప్పుడు ఎలా ఎన్ని మాటలు మార్చిందో వీడియో విడుదల చేస్తామని పవన్ కళ్యాణ్ చెప్పారు. జనసేన మాత్రం ఎప్పుడూ ఒకేమాట మీద నిలబడుతుందని అన్నారు.


## అందరికీ అందుబాటులో ఉండేది హెూమియో వైద్యం - డాక్టర్ గాడిప్రసాద్

విజయనగరం: అందరికీ అందుబాటులో ఉండేది హెూమియో వైద్యం అని డాక్టర్ గాడిప్రసాద్ అన్నారు. హెూమియో వైద్య పితామహుడు హానిమాన్ వర్ధంతిని పురస్కరించుకుని ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 1755లో జన్మించిన హానిమాన్ తొలుత అలోపతి వైద్యం చేసేవారని, తదుపరి కాలంలో ఆయన హెూమియో వైద్య విధానాన్ని కనిపెట్టి సామాన్యులకు వైద్యాన్ని చేరువ చేసారని, ప్రజలకు సేవచేసేందుకు వైద్య వృత్తిదోహదపడుతుందని కాబట్టి నేటి విద్యార్ధులు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి వైద్యవృత్తిలోకి ప్రవేశించేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హెూమియో వైద్య విధి విధానాలను విద్యార్ధులకు విశదీకరించారు.

అనంతరం క్లబ్ గరవ్నర్ సముద్రాల గురుప్రసాద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, విజయనగరం రైల్వే స్టేషన్ మేనేజర్ ఓంకారమూర్తిలు గాడిప్రసాద్‌ను సత్కరించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



| | | | |
|---|---|---|---|
| వైజాగ్ | : శరత్ AC DTS | రావికమతం | : వెంకటేశ్వర AC DTS |
| వైజాగ్ | : శారద AC DTS | కోటబొమ్మాళి | : శివకృష్ణ AC DTS |
| వైజాగ్ | : కామేశ్వరి AC DTS | అడ్డురోడ్డు | : వెంకటపతిరాజుమహల్ AC DTS |
| వైజాగ్ | : ముక్తాస్ | వీరఘట్టం | : బి.ఎం.ఆర్ AC DTS |
| కంచరపాలెం | : ఊర్వశి AC DTS | బలిజిపేట | : రామకృష్ణ AC DTS |
| గోపాలపట్నం | : శంకర AC DTS | పాతపట్నం | : ఉమామహల్ AC DTS |
| షీలానగర్ | : STBL AC DTS | పూసపాటిరేగ | : సాయికృష్ణ స్క్రీన్-1 AC DTS |
| గాజువాక | : లక్ష్మీకాంత్ AC DTS | ముక్కువ | : పద్మశ్రీ AC DTS |
| పెదగంట్యాడ | : అరుణ AC DTS | కొత్తకోట | : రవి DTS |
| నర్సీపట్నం | : శ్రీకన్య AC DTS | అరుకు | : జ్యోతి DTS |
| చోడవరం | : శ్రీసాయిలక్ష్మి AC DTS | మధురవాడ | : దుర్గ AC DTS |
| యలమంచిలి | : పరమేశ్వరి AC DTS | దేవరాపల్లి | : మహేశ్వరి DTS |
| పెందుర్తి | : నటరాజ్ AC DTS | భోగాపురం | : గోపాలకృష్ణ AC DTS |
| ఎస్.కోట | : వెంకటేశ్వర AC DTS | పైడిభీమవరం | : వెంకటరమణ AC DTS |
| తగరపువలస | : గణేష్ AC DTS | నెల్లిమర్ల | : శ్రీనివాస DTS |
| పాయకరావుపేట | : సూర్యమహల్ DTS | ఇచ్ఛాపురం | : మణికంఠ AC DTS |
| కొత్తవలస | : జయ AC DTS | | |
| విజయనగరం | : NCS 4K AC Dolby Atmos | | |
| అచ్యుతాపురం | : STBL AC DTS | | |
| గజపతినగరం | : సూర్యమహల్ AC DTS | | |
| బొబ్బిలి | : టి.బి.ఆర్ AC DTS | | |
| సాలూరు | : శ్రీరామ AC DTS | | |
| పార్వతీపురం | : వెంకటేశ్వర కళామందిర్ AC DTS | | |
| రాజాం | : సీతారామ AC DTS | | |
| చీపురుపల్లి | : వంశీ AC DTS | | |
| శ్రీకాకుళం | : సరస్వతి AC DTS | | |
| పలాస | : అన్నపూర్ణ DTS | | |
| నరసన్నపేట | : వెంకటేశ్వర AC DTS | | |
| టెక్కలి | : భవాని DTS | | |
| సోంపేట | : శివ AC DTS | | |
| ఆమదాలవలస | : శ్రీదేవి AC DTS | | |
| రణస్థలం | : రామాంజనేయ AC DTS | | |
| పొందూరు | : ఊర్వశి AC DTS | | |
| హీరమండలం | : వరలక్ష్మి AC DTS | | |
| మందస | : మహేంద్ర AC DTS | | |

ఈ చిత్రంలో నేను చేసిన ఫైట్స్, డాన్స్‌లు చాలా బాగున్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తూ హౌస్‌ఫుల్స్‌తో ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్లకు నా కృతజ్ఞతలు !
- షకలక శంకర్




రిలీజ్ : శివప్రియ ఫిలింస్
సెల్ : 9542049939

# ఘనంగా చొక్కాకుల జన్మదిన వేడుకలు

## చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ తరపున పాపా హోంకి వితరణ

## ప్రియతమ నేత క్షేమం కోరుతూ ఉత్తర నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు




చొక్కాకుల వెంకటరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి తినిపిస్తున్న ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్. శుభాకాంభలు తెలియజేస్తున్న ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బోకం శ్రీనివాస్, పరశురామ రాజు తదితరులు



చొక్కాకుల వెంకటరావు జన్మదినోత్సవం సందర్భంగా ఆ దంపతులను దుశ్శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్నిచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కళా ఆసుపత్రి అధినేత డా. పి.వి. రమణమూర్తి, విజయభాను సంస్థల అధినేత బి. చంద్రశేఖర్



పుష్పగుచ్ఛాన్నిచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా పెందుర్తి సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్



వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న తర్రా సతీష్, శాంతి స్వరూప్, రమణా రెడ్డి, 11వ వార్డు యూత్ సభ్యులు



పాపా హోంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న చొక్కాకుల వెంకటరావు దంపతులు

విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, సంఘ సేవకుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కాకుల వెంకటరావు జన్మదినోత్సవ వేడుకలు నగరంలోని సీతమ్మధారలో గల ఆయన స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగాయి. పలువురు హితులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొని తమ ప్రియతమ నేత చొక్కాకుల క్షేమాన్ని కోరుతూ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ముందుగా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చొక్కాకుల వెంకటరావు తన కుటుంబ సభ్యులతో కలిసి పాపా హోంలోని అనాధ పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులకు, తనపై ఎంతగానో అభిమానాన్ని చూపుతున్న అభిమానులకు తాను రుణపడి ఉంటానని తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని వార్డులలో తన అభిమానులు తన జన్మదిన వేడుకలు జరుపుకుంటూ పలు సేవా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు.

చొక్కాకుల వెంకటరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, పరశురామ్ రాజు, బిజెపి ముఖ్య నాయకులతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు బోకం శ్రీనివాస్, సూరిశెట్టి లక్ష్మణ్, బగాది విజయకుమార్, నగరానికి చెందిన ప్రముఖులు, విజయభాను సంస్థల అధినేత బి. చంద్రశేఖర్, కళా ఆసుపత్రి అధినేత డా. పైడి వెంకట రమణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పూడి మంగపతి రావు, వైకాపా పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్, సిఐ రమణమూర్తి, అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద, రొంగలి బుచ్చంనాయుడు, మేడపురెడ్డి జగన్నాధం, గొంపా రమణ, గొంపా దేముడు బాబు, దాసరి నాయుడు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, మాజీ కార్పొరేటర్లు పిఎల్ఎన్ పట్నాయక్, సేనాపతి అప్పారావు, బాబ్జి, విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కొప్పల బద్రీమాధవ్, బోకం శ్రీనివాస్ మిత్రమండలి సభ్యులైన బోకం బాలు, బోకం కిషోర్ కుమార్, ప్రసాద్, మరియు నగరానికి చెందిన 11వ వార్డు నాయకులు తర్రా సతీష్, ఆదిరెడ్డి అప్పారావు, శాంతి స్వరూప్, రమణారెడ్డి, మీసాల అప్పారావు అభిమాన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పవన్ కళ్యాణ అనకాపల్లి రాక



అనకాపల్లి .. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం అనకాపల్లిలో పర్యటిస్తున్నారని ఆ పార్టీ నాయకులు కొణతాల సీతారాం తెలిపారు. స్ధానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన, విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం ఉదయం విశాఖనుండి నేరుగా తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి చేరుకుంటారని, అక్కడ రైతులు, కార్మికులు, ప్రజా సంఘాల నేతలతో సమావేశం అవుతారని చెప్పారు. అలాగే జీతాలు అందక మృతి చెందిన కుటుంబాల సభ్యులను పరామర్శిస్తానన్నారు. అనంతరం అనకాపల్లి నాలుగురోడ్ల జంక్షన్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈసందర్భంగా సుంకరమెట్ట జంక్షన్ నుంచి స్కూటర్ ర్యాలీతో ఆహ్వానం పలకడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేయడం జరిగిందని చెప్పారు. కార్యకర్తలు, అభిమానుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీతారాం కోరారు.

ముందుగా జనసేన పార్టీ కార్యాలయాన్ని మహిళా వికలాంగురాలు చేతులుమీదుగా కొణతాల సీతారామ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాటిపూడి రిజర్వాయర్ పరిశీలించిన పవన్ కల్యాణ్




ఎస్.కోట : నియోజకవర్గంలో పోరాట యాత్రలో భాగంగా జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తాటిపూడి రిజర్వాయర్ ను పరిశీలించారు. అక్కడి జలాశయం, ఆ జలాలు కలుషితమయ్యే పరిస్థితులపై చర్చించారు. కొద్ది రోజుల క్రితం అరకు మన్యంలో పర్యటించినప్పుడు గాలికొండ దగ్గర బాక్సైట్ తవ్వకాలు అడ్డగోలుగా చేస్తున్న తీరుని పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ ప్రాంతమే తాటిపూడికి క్యాచ్మెంట్ ఏరియా. గాలికొండ లో తవ్వకాలుతో తాటిపూడి జలాశయంలోకి కలుషిత జలాలు చేరుతాయని నిపుణులు పవన్ కల్యాణ్ గారు దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో తాటిపూడి రిజర్వాయర్ ను సందర్శించారు.

చదవండి
చదివించండి
విజయభాను

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారి

శ్రీకాకుళం: అవినీతి అధికారి ఏసీబీ వలలో చిక్కారు. శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం వ్యవసాయ శాఖ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏవోగా పనిచేస్తున్న జి.రంగారావు రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. సంతకవిటి మండలం, సిరిపు రానికి చెందిన సప్తగిరి ఏజెన్సీ నుంచి అనుమతుల కోసం రంగారావు డబ్బులు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. మరో రూ. 46వేలు అనధికారికంగా ఉన్న నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను
## సంపాదకీయం

### స్విస్ బ్యాంకుల్లో 'నల్ల'ధనం

గతేడాది స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచుకున్న సొమ్ముకున్న యాభై శాతం పెరిగి ఏడువేల కోట్లకు చేరుకున్నదన్న వార్త దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. స్విట్జర్లాండ్ జాతీయ బ్యాంకు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ దాచుకున్న సొమ్ములో 3, 200 కోట్ల రూపాయలు కస్టమర్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. 1050 కోట్లు ఇతర బ్యాంకుల నుంచి వచ్చి చేరాయి. మిగితావి వెల్త్ మేనేజర్ల ద్వారా ఇతరతా మార్గాలలో వచ్చిచేరాయి. ఈ మూడు రూపాల్లోనూ సొమ్ము భారీగా పెరిగిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ అవినీతిని నిర్మూలిస్తాననే నినాదంతోనే అధికారానికి వచ్చారు. స్విస్ బ్యాంకుల్లో అవినీతిపరులు పోగు చేసుకున్న సొమ్మును తెప్పిస్తాననే నిర్దిష్ట హామీ కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చారు. అవినీతి సొమ్మును పేదల ఖాతాల్లోకి మళ్ళిస్తానని కూడా అన్నారు. కానీ అధికారానికి వచ్చిన తర్వాత అవినీతి సొమ్మును వెలికితీసే చర్యలను కొన్ని చేపట్టారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవడానికి బదులు అక్రమ సంపాదన సక్రమం చేసుకోవడానికి చట్టప్రకారం వెసులుబాటు కల్పించారు. పెద్ద నోట్ల రద్దు అవినీతి సొమ్మును బయటికి తేవడానికేనని చెప్పుకున్నారు. పెద్దనోట్ల రద్దు వల్ల దేశ ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కానీ ముందుగా చెప్పినట్టు అవినీతిపరుల దగ్గరి అక్రమ సంపాదన మాత్రం బయటికి రాలేదు. ఇప్పుడు తాజాగా స్విస్ బ్యాంకులలో భారతీయుల సొమ్ము 2017లో యాభై శాతం పెరిగినట్టు వెల్లడైంది. అంతకుముందు మూడేండ్లపాటు స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచుకున్న సొమ్ము తగ్గిన మాట నిజం. అయితే దానికి కారణం కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యహరించడమా లేక ప్రపంచవ్యాప్తంగా స్విస్‌బ్యాంకులపై పెరిగిన ఒత్తిడా అనే సందేహం ఉన్నది. బినామీ పేర్లతో స్విస్‌బ్యాంకులలో సొమ్ము దాచుకోవడం ఒకప్పుడు పెద్ద ఎత్తున సాగింది. ఒక దశలో స్విస్ బ్యాంకులలో ఇతర దేశాల సొమ్ము 2.3 లక్షల కోట్ల డాలర్లకు చేరుకున్నది. ప్రపంచవ్యాప్తంగా సరళీకరణ విధానాలు వచ్చిన తరువాత నల్లధనాన్ని చెలామణిలోకి తేవాలనే ప్రయత్నాలు 1980 దశకంలో మొదలయ్యాయి. స్విస్‌బ్యాంకులపై ఒత్తిడి పెట్టడం అప్పుడే మొదలైంది. సంపన్న దేశాల్లో ఆర్థిక సంక్షోభం తలెత్తడం వంటి కారణాల వల్ల అమెరికా, యూరప్ ప్రభుత్వాలు డబ్బు చెలామణిని పెంచే చర్యలు తీసుకున్నాయి. ఇందులో భాగంగా స్విస్ బ్యాంకులపై ఒత్తిడి బాగా పెరిగింది. ఒక దశలో అమెరికా స్విస్ బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. యూరప్ దేశాలు కూడా ఒత్తిడి పెంచాయి. దీంతో తమ బ్యాంకులలో ఇతర దేశస్తులు అవినీతి సొమ్ము దాచుకోకుండా కట్టుదిట్టం చేస్తున్నట్టు స్విస్ పార్లమెంట్ 2014లో ప్రకటించింది. ఈ మేరకు నగదు లావాదేవీలపై పరిమితి విధించింది. ఉన్నత స్థానాల్లోని వారిపై ఓ కన్నేసి ఉంచుతామని కూడా పేర్కొన్నది. అయినా ఫలితం లేకపోయింది. బ్యాంకింగ్ రంగంలో గోప్యతకు తావులేకుండా చేయాలని 2009లో జి20 దేశాలు కూడా నిర్ణయించాయి. అయితే ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత కూడా స్విస్ బ్యాంకులలో డిపాజిట్లు 18 శాతం పెరుగడం గమనార్హం. దీనిని బట్టి నల్లధనం నిర్మూలన మాటలకే తప్ప చేతలలో కనిపించడం లేదని స్పష్టమవుతున్నది. భారత్ వంటి దేశాలలో అక్రమంగా సంపాదించిన సొమ్మును స్విస్ బ్యాంకులలో జమ చేయడమే కాకుండా కేమన్ ఐలాండ్స్, బెర్ముడా, పనామా వంటి దేశాలకు తరలిస్తున్నారు. ఈ దేశాల్లో కొన్ని డొల్ల కంపెనీలు ఉంటాయి. వాటిద్వారా మళ్ళా సొంత దేశాల్లోకి పెట్టుబడులుగా తరలిస్తారు.

విదేశీ మార్గంలో సాగే అక్రమ ధన ప్రవాహాన్ని కనిపెట్టడం అసాధ్యమేమీ కాదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో, కఠినంగా వ్యవహరిస్తే, ఏ దారులలో సొమ్ము పారుతూ పోయిందో ఆ జాడలు దొరుకుతాయి. డొల్ల కంపెనీలను గుర్తించడం కష్టమేమీ కాదు. వాటి నుంచి వచ్చే సొమ్మును పట్టుకోవడం కూడా మరీ కష్టతరమేమీ కాదు. ప్రభుత్వం ఏ మాత్రం ఆనవాళ్ళు చెప్పినా స్విస్ బ్యాంకుల నుంచి డొల్ల కంపెనీల ద్వారా సాగే ధన ప్రవాహం ఆచూకీ లభిస్తుంది. కానీ ముం దుగా ఇందుకు తగిన దర్యాప్తు దేశంలోనే సాగాలె. స్విస్‌బ్యాంకులు అనుసరించే గోప్యతను సాకుగా చూపి చేతులు దులుపుకోవడం అలవాటైంది. స్విస్‌బ్యాంకు సహకరిస్తలేదనో, చట్టాలు అనుకూలంగా లేవనో కారణాలు చెబుతున్నారు. దీనికి తోడు చట్టపరమైన లొసుగులు కల్పించి, ఈ అక్రమ ధన ప్రవాహాన్ని చూసీచూడనట్టు ఉంటున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే అక్రమ సొమ్ము సక్రమమైన రూపంలోకి మారుతున్నది. స్విస్ బ్యాంకు ఖాతాలలో అవినీతి సొమ్ముకైనా, డొల్లకంపెనీల అక్రమ పెట్టుబడులకైనా మూలాలు మనదేశంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వానికి అవినీతిని నిర్మూలించాలనే సత్సంకల్పం ఉండాల్సిందే.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడు



నర్సీపట్నం : వర్షాకాలం ప్రారంభమైనందున వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని రోడ్లుభవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులు ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సోమవారం ఎంపిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పారిశుద్యం బావుండాలి అన్నారు. తాగునీటి శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు వ్యాధుల పట్ల అవి రావడానికి గల కారణాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 2 మూడు రోజుల్లో గ్రామస్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సదస్సులు నిర్వహించాలన్నారు. 14 ,15 ఆర్థిక సంఘం నిధులు పుష్కలంగా ఉన్నాయని సర్పంచులు గ్రామాభివృద్ధి పై పూర్తి ద ష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ మంత్రి లోకేష్ చిన్న గ్రామాలకు పెద్ద కానుకలను ఇచ్చారని చెబుతూ రెండు వేల కంటే తక్కువ జనాభా వున్న గ్రామాల్లో 10 శాతం నిధులు పంచాయితీ పెట్టుకుంటే 90 శాతం నిధులను ఉపాధిహామీ నుండి మంజూరు చేస్తారని, 2000 పైబడిన జనాభా ఉన్న గ్రామాలకు 30 శాతం నిధులను ఇస్తే 70 శాతం నిధులను ఉపాధి నిధుల నుండి అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని చిన్న గ్రామాల వారందరూ వినియోగించు కోవాలన్నారు. రోడ్లు కాలువలు స్మశానాలు మొదలైనవన్నీ నిర్మించుకోవడం మరిన్ని అభివృద్ధి పనులను చేసి సర్పంచులు ప్రజల ఆదరాబి మానాలను పొందాలని మంత్రి కోరారు. నియోజకవర్గంలో 20 పనులకు రూ.233 కోట్ల 70 లక్షలు మంజూరు చేసినం దుకు మంత్రి లోకేష్‌కు అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ పనులలో ముఖ్యంగా భీమబోయపాలెం గ్రామం నుండి కస్తూరిబా స్కూలుకు, ఎంజిఆర్‌పి అగ్ర హారం రోడ్డు ఉన్నాయని ఇవన్నీ అక్కడి ప్రజల చిరకాల కోరిక అని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాకు 5 బీసీ ఆశ్రమ పాఠశాలలు మంజూరు చేయడం పట్ల మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మాకవరపాలెంలో ఈ సంవత్సరం నుండి బిసి బాలుర ఆశ్రమ పాఠశాల ఆరంభం అవుతుందని చెప్పారు.

# నారుపోతలు ప్రారంభం

రావికమతం : మండలంలో రైతులు వరినారుపోతలు ప్రారంభించారు.

ఇటీవల అడపాదడపా వర్షాలు కురవడంతో ఈ ఏడాది దుక్కి దున్ని విత్తనాలు వేసే అవకాశం లేక పోవ డంతో అంతటా బురదమడులలోనే విత్తనాలు వేస్తున్నారు. సాధారణంగా రైతులు మృగశిర, ఆరుద్రకార్తెలో నారు పోస్తుం టారు. అయితే తరచూ వర్షాలు కురవడంతో మడులన్నీ నీటితో ఉండటంతో దుక్కి దున్ని నారువేసే వీలులేక రైతులు బురదతోనే గొప్పులు తవ్వి నారుపోతలు ప్రారంభించారు.

# 32 ఏళ్లుగా ప్రజా జీవితంలో దాడి



అనకాపల్లి : ఒకటి... రెండు కాదు... ఏకంగా 32 ఏళ్లపాటు, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి. ఎమ్మెల్యేగా.... మంత్రిగా.... శాసనమండలి ప్రతిపక్ష నేతగా.... ఇలా ఏ పదవి చేపట్టిన ఆ పదవికే వన్నె తెచ్చారు. ఆయనే దాడి వీరభద్రరావు ఎన్నడూ పదవులకోసం పాకులాడలేదు. పదవులే వచ్చి, ఆయన్ని వరించాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి (1983) ఆపార్టీలో కొనసాగుతూ అనూహ్యంగా 1985లో జరిగిన ఎన్నికలలో ఆ పార్టీ టిక్కెట్టు పొంది బారీ విజయం పొందారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఏకంగా 20 ఏళ్ల శాసన సభ్యునిగా కొనసాగారు. అనకాపల్లి చరిత్రలో వరుసగా నాలుగు దపాలు ఎన్నికైన ఏకైక వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచారు. తర్వాత శాసన మండలికి అదే పార్టీ నుండి ఎన్నికై ప్రతిపక్ష నేతగా, ఆరేళ్లపాటు, వ్యవహరించారు. తన కంచుకంఠంతో రాష్ట్ర సమస్యలపై, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గడగడలాడించారు. ఇలా చట్ట సభల్లో 25 ఏళ్ల కు పైగా ప్రాతినిద్యం వహించిన ఘనత సొంతం చేసుకున్నారు. మంత్రిగా కొద్దికాలం పనిచేసినప్పటికీ, తనదైన శైలిని ప్రదర్శించి, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు మన్ననలు అందుకున్నారు. తెలుగుదేశం పార్టీలో కీలక వ్యక్తిగా ఎదిగారు. అనకాపల్లి గవరపాలెం సంతబయల సామాన్యా మద్యతరగతి కుటుంబంలో జన్మించిన, దాడి వీరభద్రరావు ఉన్నత విద్య అభ్యసించి, కవిగా, రచయితగా, సాహితీ వేత్తగా, ఆయా రంగాలలో ప్రముఖుల మన్ననలు అందుకున్నారు. పలుకే బంగారమాయే నాటికను రచించి వందలాది ప్రదర్శనలు ఇచ్చి, అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మన్ననలు, ప్రశంసలు పొందారు. వృత్తి రిత్యా ఎఎంఎల్ కళాశాలలో హిందీ అద్యాపకునిగా సుదీర్ఘ కాలం పనిచేసారు. సినిమా రంగంలో అనేక మంది ప్రముఖలతో పరిచయాలు కలిగిన దాడి వీరభద్రరావు, రావుగోపాలరావు వంటి వారికి అత్యంత ఆప్తునిగా ఉండేవారు. ముగ్గురు కుమారులు, ఒక్కకుమార్తె ఉన్న ఆయనకు అభిమానులే కొండంత ఆస్థి కొన్ని కారణాల వలన తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన అక్కడ ఇమడలేక బయటకు వచ్చి ఐదేళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారమే జెండా, అజెండాగా పనిచేస్తున్నారు. త్వరలో ఆయన తీసుకునే నిర్ణయం కోసం అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.

టీడీపీ వైసిపి జనసేన, బిజేపి, కాంగ్రెస్ వంటి పార్టీల నుండి ఆహ్వానాలు అందుతున్నా, వేచి చూసే దోరణి అవలంబిస్తున్నారు. కొద్ది రోజుల్లో రాజకీయ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఏమైనా జిల్లా రాజకీయాలతో పెనవేసుకుపోయిన దాడి వీరభద్రరావు 32 ఏళ్ల జనంలో ఉండంటం విశేషం. మరిన్ని ఏళ్ల ప్రజా సమస్యలపై పనిచేయాలని, అభిమానలు ఆశిస్తున్నారు.

పుట్టిన రోజుకు భారీ ఏర్పాట్లు ... మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగానిర్వహిం చేందుకు ఆయన అనుచరులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఉదయం గవరపాలెం సంతబయల తమ స్వగృహం వద్ద నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. కేక్ కటింగ్ అనంతరం సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఈ వేడుకలలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## కవి సమయం

### 'ప్రేమ'

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ
ప్రపంచం అంతా ప్రేమమయం
సముద్రం నుండి అలలు
చంద్రుని నుండి వెన్నెల
సూర్యుని నుండి కిరణాలు
దైవం నుండి ప్రేమ దివ్యలీల
కర్మశ హృదయాన్ని మార్చే శక్తి
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి
ప్రతి ఫలాన్ని ఆశించనిది
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 9063622665

# పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : పంచమి సా.6.17; శతభిషం రా.11.59; ఉ.వ.5.46ల 7.30. | మంగళవారం 03-07-2018

**మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

**వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

**మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

**కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసో పేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత

.**ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

**మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

**కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సా హపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా





విశాఖపట్నం : పిసిసి కార్యదర్శి గుంటూరు వెంకటనరసింహరావు , విశాఖ ఉత్తరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గుంటూరు భారతీ తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామాలను పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి , పీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి కి పంపారు. పార్టీకి తొలి నుంచి అంకితభావంతో పనిచేశామని, పార్టీ అభివృద్ధికి కృషి చేసా మని పేర్కొన్నారు.

పార్టీలో వున్న గొప్ప నాయకులతో అందరితో కల్సి పని చేసినందుకు తమకు ఎంతో సంతోషంగా వుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు , కార్యకర్తలు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారని వారి అందరికి కృతజ్ఞతలు చెప్పారు. ఇంత కాలం ఆదరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఎయిర్‌పోర్టు అథార్టీ ఆఫ్ ఇండియా టెండర్లను ఎందుకు రద్దుచేశారు?
### వైయస్సార్ నాయకులు మజ్జి శ్రీనివాసరావు ప్రశ్న

విజయనగరం: జిల్లాలో గల భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంనకు ఏ కారణాలు చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టు అథార్టీ ఆఫ్ ఇండియా వేసిన టెండర్లను రద్దుచేశారో అ పనులను తామే చేపడతామని ఏఏఐ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాస్తూ టెండర్ల గడువు పొడిగించాలని కోరడం వెనుక గల కారణాలను కేంద్రవిమానయానశాఖా మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు ప్రజలకు వెల్లడి చేయాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థఅయిన ఏఏఐ దాఖలు చేసిన టెండర్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రద్దు చేసిన వెంటనే జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించి దీని వెనుక అనేకచీకటి కోణాలు ఉన్నాయని దీనిపైఅప్పటి విమానయాన శాఖామంత్రిగా ఉన్న అశోక్‌గజపతిరాజును స్పందించాలని కోరిన మీదట అంతర్జాతీయ విమానాశ్రయాలు నిర్మించే సామర్థ్యం తమ సంస్థకు లేదని గత ఫిబ్రవరిలో అశోక్ వెల్లడించారని శ్రీనివాసరావు పేర్కొంటూ అశోక్‌గజపతిరాజు మంత్రిపదవికి రాజీనామా చేసిన తరువాత ఆ శాఖకు సామర్థ్యం కలిగిందా అని ఆయన వ్యంగంగా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతికి సహకరించేటందుకు అశోక్‌గజపతిరాజు ఈ విధంగా వ్యవహరించారని శ్రీనివాసరావు అభిప్రాయ పడ్డారు.తాజాగా విమానాశ్రయం నిర్మాణంతో పాటు మెయింట్‌నెన్స్, రిపేర్సు, ఆపరేట్‌తో పాటు ఏవియేషన్ అకాడమీని తామే నిర్మిస్తామని , అదనపు పనులు చేపట్టాలంటే రాయితీ ఒప్పందంలో వాటిని పొందు పర్చవచ్చని టెండర్ల గడువు పొడిగించాలని ఏఏఐ కోరుతుంది అంటే అప్పట్లో విమానాయాన శాఖామంత్రిగా ఉన్న అశోక్‌గజపతిరాజు ఒత్తిడి ఏఏఐ పై ఉండి ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టులో చేసిన దోపిడీ వలె ఎయిర్‌ఫోర్టు నిర్మాణం పనులు ప్రభుత్వ రంగ సంస్థకు కాకుండా ప్రైవేట్ సంస్థకు అప్పగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనగా కనపడుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం ఏఏఐకి పనులు అప్పగిస్తే అత్యధికంగా 30.2 శాతం రెవెన్యూవాటా రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని ఎకరాకు ఏటా ఇరవైవేలు రూపాయలు వంతున భూమికి లీజు, 26శాతం ఈక్విటీని ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ఏఏఐ తెల్పినందున ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

ఎయిర్‌ఫోర్టు టెండర్ల రద్దు విషయంలో చోటు చేసుకున్న పరిస్థితులు సవివరంగా వైసిపి రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ ప్రధాన మంత్రికి, విమానాయానశాఖ ఉన్నతాధికారులకు లేఖ ద్వారా తెలిపారని దాని ఫలితంగానే నేడు ఏఏఐ పనులు చేపడతామని ముందుకు వచ్చిందని శ్రీనివాసరావు తెలిపారు. విమానాశ్రయం ప్రకటనతో భూసేకరణ ప్రారంభంనుండి రాష్ట్ర ప్రభుత్వ అధినేత భూదోపిడీ ఆలోచనతో ఎయిర్‌ఫోర్టుకి పదివేలు ఎకరాలు ఉండాలని ముఖ్యమంత్రి తెల్పగా ఆ ప్రాంత రైతులు విలువైన భూములు ఇవ్వడానికి నిరాకరించారని తమ నాయకుడు ప్రతిపక్ష నేత వై.యస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ ప్రాంతంలో పర్యటించి రైతులకు నచ్చచెప్పిన మీదట ప్రభుత్వం 2,500 ఎకరాలకు కుదించుకుందని ఆయన తెలిపారు.

అశోక్‌గజపతిరాజు కేంద్రమంత్రిగా ఉన్నన్నాళ్లు ప్రత్యేకహోదా, రైల్వేజోను, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు గూర్చి ఏనాడైనా పార్లమెంటులోగాని, కేబినెట్ సమావేశాల్లోగాని ప్రస్తావించారా? శ్రీనివాసరావు ప్రశ్నించారు.అటువంటప్పుడు రైల్వేజోన్‌కోసం దీక్షలు చేస్తామని ఆపార్టీ నేతలు ప్రకటనలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు.

సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, చనుమల వెంకటరమణ, అంబళ్ల శ్రీరాములునాయుడు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, ఎం.ఎల్.ఎన్.రాజులు పాల్గొన్నారు.